
# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 158 (కాంప్లిమెంటరీ కాపీ) 21-4 - 2024 పేజీలు : 12

Digital Edition




## కాంగ్రెస్ పభుత్వాన్ని కూల్చేందుకు
# మోదీ, కెడి ఏకమయ్యారు : రేవంత్

అదిలాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని మోదీ, కేసీఆర్ విషం కక్కుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆదిలాబాద్‌లో నిర్వహించిన జన జాతర సభలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ను ఓడించాలని మోదీ, కేసీఆర్ కక్ష కట్టారని ఫైర్ అయ్యారు.

ఆ ఇద్దరూ తోడు దొంగలేనని విమర్శించారు. డిసెంబర్‌లో ఒక దొంగను ఓడగొట్టామని, మే 13న మరో దొంగను ఓడిస్తామన్నారు. వివరాలు 2లో




## కాంగ్రెస్ ను గెలిపించండి
# పసుపు బోర్డు తెస్తా :రేవంత్ రెడ్డి

నిజామాబాద్: సెప్టెంబర్ 17లోపు చక్కెర పరిశ్రమను పునరుద్ధరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నిజామాబాద్ పాత కలెక్టరేట్ మైదానంలో కాంగ్రెస్ పార్టీ నేడు నిర్వహించిన 'జనజాతర' సభలో ఆయన ప్రసంగిస్తూ, పసుపు బోర్డు ఏర్పాటుపై మోదీ ఇచ్చిన ప్రకటనలో ఎక్కడా నిజామాబాద్ పేరు లేదన్నారు. నిజామాబాద్‌లోనే బోర్డు ఏర్పాటు అని స్పష్టంగా చెప్పకుండా నోట్ విడుదల చేశారని విమర్శించారు. ఎన్నికలు అయ్యాక బోర్డును ఎక్కడ ఏర్పాటు చేస్తారో తెలియదన్నారు.

## పదేళ్లలో కరీంనగర్ కు కేసీఆర్
# ఏం చేశారో చెప్పాలి.. బండి సంజయ్



పదేళ్లు అధికారంలో ఉండి కరీంనగర్ కు కేసీఆర్ ఏం చేశారో చెప్పాలని కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ ప్రశ్నించారు. కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ%ౌ% పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడిందని.. సర్పంచ్ లను సైతం బిచ్చగాళ్లను చేశారంటూ ఎంపీ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజల కష్టాలను ఏనాడు పట్టించుకోకుండా ఫామ్ హౌజ్ లో పడుకున్న కేసీఆర్.. నన్ను ఓడించేందుకు కరీంనగర్ కు వస్తున్నాడట అంటూ ఎద్దేవా చేశారు. వివరాలు 2లో



## పశ్చిమ దేశాలతో యుద్ధానికి సై : పుతిన్

హైదరాబాద్ : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌కు సైనికపరమైన మద్దతును ప్రకటించడం ద్వారా అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు యావత్ ప్రపంచాన్ని యుద్ధం ముంగిట నిలబెట్టాయని ఆయన తెలిపారు. ఆ మూడు దేశాల అడ్డదిడ్డమైన నిర్ణయాల వల్ల అణ్వాయుధ శక్తుల నడుమ ప్రత్యక్ష ఘర్షణకు దారితీసే విషమ పరిస్థితులు అలుముకున్నాయని కామెంట్ చేశారు. రష్యాను ఓడించాలనే దురుద్దేశంతోనే ఉక్రెయిన్‌కు సైనిక సహాయం అందించే బిల్లుకు అమెరికా చట్టసభలు ఆమోదం తెలిపాయని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ ఆరోపించారు. రష్యా ప్రయోజనాలను దెబ్బతీయడంపైనే నాటో కూటమి ఫోకస్ చేస్తోందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అణ్వాయుధ నియంత్రణపై అమెరికాతో రష్యా చర్చలు జరపాలనే అంశమే సరికాదని ఆయన స్పష్టం చేశారు. రష్యాను అప్రతిష్టపాలు చేసేందుకు పశ్చిమ దేశాలు కుట్రపన్నాయన్నారు.



## మోదీ అంటే..గ్యారెంటీ!
# అధికారం అంటేనే ప్రజా సేవ

- ప్రజల ఆలోచనల్లో మార్పు వచ్చింది
- ప్రధాని పీఠంపై కూర్చొని ఎంజాయ్ చేయడం లేదు
- ప్రజల విశ్వాసంతో విజయం సాధించాం
- సిద్ధాంతాలను, కలలను అమలు చేశాం
- సెంటిమెంట్లతోనే అప్పట్లో కాంగ్రెస్ గెలిచింది
- యావత్ దేశం వారి వెంటే నడిచింది
- ప్రజలు కోరుకున్నది వారు చేయలేదు
- సాధారణ ప్రజల కంటే ఎక్కువ సమయం పనిచేస్తున్నా
- సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్.. సబ్‌కా ప్రయాస్ నినాదం
- దేశ ప్రజల వద్దకు ఆత్మ విశ్వాసం, గ్యారెంటీలతో వెళు_న్నాంసుస్థిర ప్రభుత్వం ఏం చేసిందో అంతా చూస్తున్నారు
- ప్రపంచ దేశాలన్నీ భారత్‌ను ఎంతో గౌరవిస్తున్నాయి
- పాలసీలు, విధానాలే మా ప్రభుత్వానికి ప్రాణవాయువు
- ఓ మీడియా సంస్థతో ప్రధాని మోదీ ఇంటర్వ్యూ

స్పెషల్ డెస్క్:


భారత దేశం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. ఇంతకుముందు ఉన్న ప్రభుత్వాలు ప్రజల సెంటిమెంట్‌తో ఆడుకున్నాయి. ప్రజల ఆశలు, ఆశయాలను పట్టించుకోలేదు. దీంతో ప్రపంచం ముందు భారత దేశం చిన్నచూపునకు గురయ్యింది. అయితే.. నేను దేశ పరిస్థితులను, ప్రపంచ పోకడలను ప్రజలకు తెలియజేశాను. అప్పట్లో నాకు అవకాశం మాత్రమే ఇచ్చారు.

వివరాలు 2లో



## ఖర్గేతో భట్టి విక్రమార్క, పొంగులేటి భేటీ

ఖమ్మం కాంగ్రెస్ లోక్ సభ సీటు విషయంలో ఇంకా క్లారిటీ రాలేదు. ఖమ్మం లోక్ సభ సీటుపై పట్టుదలతో సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ సీటు కోసం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పట్టుదలతో ఉన్నారు. తన సోదరుడు ప్రసాద్ రెడ్డికి సీటు కావాలని ఆయన పట్టుబడుతున్నారు. మరోవైపు ఇదే సీటు కోసం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క కూడా పట్టుదలతో ఉన్నారు. తన భార్య నందినికి లేదా రాయల నాగేశ్వరరావుకు టికెట్ ఇవ్వాలని కోరుతున్నారు. వివరాలు 2లో



## ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు కోర్టులో చుక్కెదురు

ప్రతిరోజు వైద్యుడిని సంప్రదించేందుకు పిటిషన్ దాఖలు చేసిన కేజ్రీవాల్

కేజ్రీవాల్ పిటిషన్‌ను తిరస్కరించిన రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు

అవసరమైతే ఎయిమ్స్ నిపుణులతో మెడికల్ బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశాలు

ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టులో చుక్కెదురైంది. మద్యం పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆయన ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. వివరాలు 2లో

## కాంగ్రెస్ పభుత్వాన్ని కూల్చేందుకు మోదీ, కెడి ఏకమయ్యారు : రేవంత్

అదిలాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని మోడీ, కేసీఆర్ విషం కక్కుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆదిలాబాద్‌లో నిర్వహించిన జన జాతర సభలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ను ఓడించాలని మోదీ, కేసీఆర్ కక్ష కట్టారని ఫైర్ అయ్యారు. ఆ ఇద్దరూ తోడు దొంగలేనని విమర్శించారు. డిసెంబర్‌లో ఒక దొంగను ఓడగొట్టామని, మే 13న మరో దొంగను ఓడిస్తామన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన సీసీఐ పరిశ్రమను మోదీ, కేడీ కలిసి మూయించారని రేవంత్ ఆరోపించారు. త్వరలోనే తిరిగి సీసీఐ పరిశ్రమను రీ ఓపెనింగ్ చేయిస్తామని హామీ ఇచ్చారు.

త్వరలో రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేయబోతున్నామని అన్నారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును కట్టి తీరుతామన్నారు. ఇందుకోసం మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నామని అక్కడి ముంపు ప్రాంతాలపై ప్రభుత్వాన్ని ఒప్పిస్తామని హామీ ఇచ్చారు.

మోదీ, కేడీ పదేళ్లు అధికారంలో ఉండి తెలంగాణకు ఏమీ చేయలేదని విమర్శించారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీకి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు.

అధికారంలోకి వస్తే ప్రజల ఖాతాల్లో డబ్బులు వేస్తామని ప్రధాని మోదీ చెప్పారన్నారు. జన్ ధన్ ఖాతాలో డబ్బులు ఏమయ్యాయి? అని ప్రశ్నించారు. ఇప్పటికే ఐదు గ్యారెంటీలను అమలు చేశామని%ొ% మిగతా హామీని కూడా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.. ఆదిలాబాద్‌లో యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామన్నారు. . రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామన్నారు. . పేదలకు ఉచితంగా కరెంట్ ఇస్తున్నామన్నారు. పేదల ఇళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగులు నింపుతోందని ఈ వెలుగులు ఆపాలనే కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టాలని చూస్తున్నారని ఆరోపించారు.

తెలంగాణలో ప్రజాపాలన ప్రారంభమైందని%ొ% అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నాయన్నారు. పేదలకు అండగా నిలబడిన వారికి కాంగ్రెస్ పార్టీలో అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ఇక్కడి నాగోబా జాతరకు రూ.6 కోట్లు కేటాయించాలని నిర్ణయించినట్లు చెప్పారు. కుప్టి ప్రాజెక్టును పూర్తి చేసి ఆదిలాబాద్‌ను సస్యశ్యామలం చేస్తామన్నారు.

## మోదీ అంటే..గ్యారెంటీ!
## అధికారం అంటేనే ప్రజా సేవ

ప్రజల ఆలోచనల్లో మార్పు వచ్చింది
ప్రధాని పీఠంపై కూర్చొని ఎంజాయ్ చేయడం లేదు
ప్రజల విశ్వాసంతో విజయం సాధించాం
సిద్ధాంతాలను, కలలను అమలు చేశాం
సెంటిమెంట్లతోనే అప్పట్లో కాంగ్రెస్ గెలిచింది
యావత్ దేశం వారి వెంటే నడిచింది
ప్రజలు కోరుకున్నది వారు చేయలేదు
సాధారణ ప్రజల కంటే ఎక్కువ సమయం పనిచేస్తున్నా
సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్.. సబ్‌కా ప్రయాస్ నినాదం
దేశ ప్రజల వద్దకు ఆత్మ విశ్వాసం, గ్యారెంటీలతో వెళ్తున్నాం
సుస్థిర ప్రభుత్వం ఏం చేసిందో అంతా చూస్తున్నారు
ప్రపంచ దేశాలన్నీ భారత్‌ను ఎంతో గౌరవిస్తున్నాయి
పాలసీలు, విధానాలే మా ప్రభుత్వానికి ప్రాణవాయువు
ఓ మీడియా సంస్థతో ప్రధాని మోదీ ఇంటర్వ్యూ

స్పెషల్ డెస్క్:

భారత దేశం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. ఇంతకుముందు ఉన్న ప్రభుత్వాలు ప్రజల సెంటిమెంట్‌తో ఆడుకున్నాయి. ప్రజల ఆశలు, ఆశయాలను పట్టించుకోలేదు. దీంతో ప్రపంచం ముందు భారత దేశం చిన్నచూపునకు గురయ్యింది. అయితే.. నేను దేశ పరిస్థితులను, ప్రపంచ పోకడలను ప్రజలకు తెలియజేశాను. అప్పట్లో నాకు అవకాశం మాత్రమే ఇచ్చారు. ఆ తర్వాత దేశ పరిస్థితుల తీరును సమూలంగా మార్చేశాను. ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చేలా సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు చేశాం. పదేండ్లుగా కేంద్రంలోని ప్రభుత్వం ప్రజా జీవన విధానంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చింది. ఇవన్నీ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. అవినీతి రహిత పాలన అనేది మాకు ఎంతో కీలకం. అయితే.. దర్యాప్తు సంస్థల పనితీరు బాగుంటే.. తామేదో చేసినట్టు కొంతమంది ఆరోపణలు చేస్తున్నారు. వాటి పని అవి చేసుకుంటూ పోతే ప్రశ్నించడం ఎందుకు?.. పనిచేయకుంటే బాధపడాలి కానీ, పనిచేస్తుంటే ఎందుకు బాధపడాలి అని ప్రధాని మోదీ అన్నారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు.

%ప్రశ్న: మీరు రెండుసార్లు విజయం సాధించారు. మూడోసారి విజయం కోసం భారత వృద్ధి గురించి మాట్లాడుతున్నారు. ఈ దేశ వృద్ధి, మీ విజయం మధ్య కాంబినేషన్ ఏమిటి?

జవాబు: చూడండి%ొ% మొదటి విషయం ఏమిటంటే ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికల్లో పోటీ చేసి ప్రజల విశ్వాసాన్ని పొందాలనే ఆకాంక్ష ప్రతి రాజకీయ పార్టీకి వుంటుంది. ప్రజల విశ్వాసంతో విజయం సాధించి అధికారంలోకి వచ్చిన తర్వాత సిద్ధాంతాలను, కలలను అమలు చేసేందుకు ప్రయత్నించాలని నేను కోరుకుంటున్నా. ఏ రాజకీయ పార్టీకైనా ఇలాంటి ఆశయం లేకపోతే ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. ప్రజాస్వామ్యం ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు ఏదో ఒక రోజు అధికారంలోకి వచ్చి తమ ఆలోచనల ఆధారంగా దేశానికి సేవ చేస్తామనే భావన కలిగి ఉండాలి. ఇది ప్రజాస్వామ్యానికి అవసరం. బీజేపీ విషయానికొస్తే.. 2014కు ముందు కాంగ్రెస్‌కు 5-6 దశాబ్దాలు పాలించే అవకాశం వచ్చింది. ఆనాడు వారికి ప్రతిపక్షం లేదు. ఇప్పటిలాగ మీడియా కూడా అంతగా లేదు. ఉన్నా ఇంత ఎఫెక్టివ్?గా పనిచేసేది కాదు. అంటే ఓ రకంగా వారు ఏం చేసినా ఎదురు చెప్పేవారు లేరు. దేశం కూడా వారి వెంటే ఉండేది. స్వాతంత్ర్యోద్యమం తర్వాత సెంటిమెంట్లు ఉన్నందున యావత్ దేశం వారు కోరుకున్నది చేయగలిగింది. కానీ, వారు ఆ అవకాశాన్ని కోల్పోయారు. క్రమంగా పరిస్థితులు మరింత దిగజారాయి. అలాంటి పరిస్థితుల్లో 2013లో నాకు భారతదేశం గురించి ఏం తెలుసో, ప్రపంచం గురించి ఏం తెలుసో ప్రజలకు చెప్పాను.

### ప్రజల ఆలోచన్నల్లో మార్పు వచ్చింది..

దేశం సమస్యాత్మక పరిస్థితుల్లో ఉన్నపుడు ప్రజలు నన్ను నమ్మారు%ొ% సేవ చేయడానికి అవకాశం ఇచ్చారు. 2014 సంవత్సరంలో ఆశలు చిగురించాయి. ప్రజల హృదయాల్లోనే కాదు నా ఆలోచనల్లోనూ ప్రజల అంచనాలను నెరవేరుస్తామనే ఆశ ఉంది. వచ్చే ఐదేళ్లు ప్రభుత్వాన్ని నడపడం అంటే.. నేను పాలించను, ప్రజాసేవ చేస్తానంతే. నా దృష్టిలో ప్రభుత్వాన్ని నడపడం అంటే పాలించడమని అర్థం కాదు. సేవచేయడం. నేను ప్రధాని పీఠంపై కూర్చుని ఎంజాయ్ చేయాలనుకునే రకం కాదు. నేను ప్రజల కోసం సాధారణ పౌరుడికంటే కష్టపడి పనిచేస్తా. మా పనితీరును ప్రజలు చాలా నిశితంగా గమనిస్తున్నారు. 2014లో ఆశాజనక వాతావరణం ఉంటే, 2019లో అది విశ్వాసంగా మారింది. సామాన్య ప్రజలు చూపించే నమ్మకం నాలో కొత్త విశ్వాసాన్ని నింపింది. మేము సరైన దిశలోనే ఉన్నామని అనుకున్నాను. దేశంలో సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా ప్రయాస్ అనే మంత్రాన్ని అమలు చేయగలిగాం. 2019లో ఆత్మవిశ్వాసంతో ఎన్నికలకు వెళ్లాము. కానీ, 2024లో దేశ ప్రజల వద్దకు సంపూర్ణ విశ్వాసంతో వెళుతున్నాం.

### సుస్థిర ప్రభుత్వాన్ని సుసాధ్యం చేశాం..

ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా 13-14 ఏళ్ల అనుభవం, 10 ఏళ్ల ప్రధానిగా అనుభవంతో చెబుతున్నా %ొ% నా పనితీరును బట్టి చెబుతున్నా%ొ% ఈసారి ప్రజలవద్దకు గ్యారంటీలతో వెళుతున్నాం. అంటే మొదట ఆశ, తర్వాత నమ్మకం, ఇప్పుడు హామీ. ఒక హామీ ఇచ్చామంటే అది మనపై పెద్ద బాధ్యతను పెడుతోంది. ప్రపంచానికి ఈరోజు భారత్‌పై నమ్మకం ఏర్పడిందని నేను భావిస్తున్నా. 30 ఏళ్లుగా భారత్‌లో అస్థిర ప్రభుత్వాలను ప్రపంచం చూసింది. అస్థిర ప్రభుత్వాల వల్ల దేశానికి తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో ప్రపంచం ముందు భారత్‌కు విలువ లేకుండా పోయింది. అయితే సుస్థిర ప్రభుత్వం ఏం చేయగలదో దేశ ఓటర్లు చూశారు. అందుకే మోదీ 2024 ఎన్నికల్లో పోటీ చేయడం లేదని అనుకుంటున్నారు. బీజేపీ పోటీ చేయడం లేదని అనుకుంటున్నారు.. దేశ ప్రజలే పోటీ చేస్తున్నట్లు భావిస్తున్నారు. దేశ ప్రజలు 10 ఏళ్ల అనుభవంతో నిర్ణయాలు తీసుకుంటున్నారు. అందుకే ఈ ఎన్నికలకు చాలా ప్రాధాన్యం ఉంది.

### ప్రశ్న : ప్రస్తుతం క్షేత్రస్థాయిలో సెంటిమెంట్ ఎలా ఉందని మీరు భావిస్తున్నారు ?

జవాబు: నేను చాలా కాలంగా ప్రజా జీవితంలో పని చేస్తున్నాను. నేను 'సంఘటన్' కార్యకర్తగా కూడా పనిచేసాను. కాబట్టి పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థంచేసుకోగలను. నేను జ్యోతిష్కుడిని కాదు.. కానీ ఎక్కడికి వెళ్లినా అక్కడి పరిస్థితులను అర్థం చేసుకోగలను. దాన్ని బట్టి మాట్లాడగలను. ఎన్నికల సమయంలో మాత్రమే పర్యటనలు చేసే వ్యక్తిని కాదు. సాధారణంగా వారానికోసారి ప్రయాణిస్తా. ప్రతి శుక్రవారం, శనివారం, ఆదివారం ఏదో ఒక ప్రదేశానికి వెళ్తా. అధికారిక పనులు కూడా ప్రజల మధ్యనే చేస్తున్నా. కాబట్టి నేను మారుతున్న పరిస్థితులను అంచనా వేయగలుగుతున్నా. ఇప్పుడు కనిపిస్తున్న వన్ సైడ్ వాతావరణం ఎన్నికలు ప్రకటించిన తర్వాత సృష్టించబడలేదని నమ్ముతున్నా. ప్రజల అపూర్వ మద్దతుతో పాటే గత 10 సంవత్సరాలుగా ఇది పెరుగుతూ వస్తోంది.

### దేశాన్ని ఎవరి చేతిలో పెడుతున్నా అని ఆలోచిస్తున్నారు..

మీరు సాధారణ ఓటరు అయితే ఓటు వేసేటప్పుడు ఏమనుకుంటారు? నేను దేశాన్ని ఎవరికి ఇస్తున్నాను? అని ముందుగా మీరు ఆలోచించండి. అప్పుడు మీరు చూసే వ్యక్తులను పోలుస్తారు. అప్పుడు అనుకుంటారు మేము దేశానికి మంచి చేసిన ట్రాక్ రికార్డ్ వున్నవారి చేతుల్లో పెట్టాలని. చెప్పింది చేసి చూపించేవారిని ఎన్నుకుంటారు. ఇలాగే ఓ ఆలోచన ఏర్పడుతుంది. రెండోది మా మిత్రపక్షాలు ఎవరు, మా ఆలోచన ఏమిటి, మా ఎజెండా ఏమిటో మీరు చూస్తారు. ఇదే క్రమంలో ఇతరుల పనులు, అనుభవాలు ఎలా ఉన్నాయో కూడా చూస్తారు. ఈ ఎన్నికల్లో ఒక మంచి విషయం ఏమిటంటే 2014లో ఓటర్లు పోల్చడానికి తక్కువ అవకాశాలు ఉన్నాయి. అప్పుడు చాలా కోపం వచ్చింది. కానీ ఈసారి (గత ప్రభుత్వం) చేసేదానితో పోల్చారు%ొ% మోదీ ఇది చేస్తున్నారు, వాళ్లు ఈ తప్పు చేశారు, కానీ మోదీ చేయలేదు. వాళ్లు తప్పు చేసేవారు, మోదీ చేయరు. ఇలా ఇలా పోల్చడం ద్వారా ఓటర్లు ఒక నిర్ణయానికి వచ్చారు. అందుకే వారి కళ్లలో ప్రేమ, ఆకర్షణతో పాటు 'మిమ్మల్ని ఈ ఎన్నికల్లో గెలిపిస్తాం మోదీజీ! మీరు ప్రశాంతంగా ఉండండి, చింతించకండి' అనే బాధ్యత కనిపిస్తోంది.

ప్ర): మీ ప్రభుత్వం అవినీతికి వ్యతిరేకంగా ఉంది. రాజకీయ కారణాలతో కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని చాలామంది అంటున్నారు. దీని గురించి ఏం చెబుతారు?

జవాబు : మీరు దీన్ని గమనించినందుకు నేను కృతజ్ఞుడను. నేను ఆర్థికంగా బలమైన రాష్ట్రానికి చెందినవాడిని. 13 సంవత్సరాలు సంపూర్ణ మెజారిటీతో ప్రభుత్వాన్ని నడిపాను. ఇక గత 10 సంవత్సరాలుగా ప్రధానిగా ఉన్నా. ప్రజలు నా జీవితాన్ని చూస్తున్నారు. నా సహచరులు కూడా నా జీవితాన్ని చూస్తున్నారు. వారు నా పద్ధతులు చూశారు. నేను ఇలాంటి విషయాలకు విలువ ఇస్తే ఎవరూ అడుగు కూడా బయటపెట్టలేరు. రెండో విషయం ఏమిటంటే.. మొదటినుంచి నా ప్రభుత్వాన్ని పాలసీలే నడిపించాలని కోరుకుంటాను. కొన్నిసార్లు విధానాల రూపకల్పనలో తప్పులు జరుగుతుంటాయి. వాటిని గుర్తించి విమర్శించే హక్కు ప్రజలకు ఉంటుంది. పాలసీతో తప్పొప్పులు ఉన్నపుడు అధికారులు కూడా చూస్తాం, చేస్తాం అనే పరిస్థితి ఉండదు. వివక్షకు అవకాశం ఉండదు. ఇక పౌరులు కూడా అది తన హక్కు అయితే దక్కుతుంది.. లేదంటే దక్కదని భావిస్తారు. కాబట్టి పాలసీలపై నమ్మకం పెరుగుతుంది.

### ఉద్యోగ నియామకంలో మార్పులు చేశాం

మేము కూడా కొన్ని అడుగులు వేయడం మీరు చూసారు. గతంలో 3, 4వ స్థాయి ఉద్యోగుల నియామకానికి ఇంటర్వ్యూలు జరిగాయి. ఈ ఇంటర్వ్యూ కేవలం 30 సెకన్లలో ముగిసిపోయేది. అభ్యర్థి మంచివాడా, చెడ్డవాడా అని కేవలం 30 సెకన్లలో నిర్ణయించగల తెలివైన వ్యక్తిని నేను ప్రపంచంలో ఎక్కడా చూడలేదు. కాబట్టి ఇంటర్వ్యూ విధానం తీసివేయాలని చెప్పాను. అన్ని అర్హతలు గలవారు తమ బయోడేటా ఆధారంగా దరఖాస్తు చేసుకుంటారు. ఉద్యోగాలకు ఎవరు అర్హులో, ఎవరు కాదో కంప్యూటర్ నిర్ణయిస్తుంది. కంప్యూటర్ ఫలితాల్లో వచ్చిన మొదటి 200 మందికి అపాయింట్‌మెంట్ ఆర్డర్‌లను అందజేయండని చెప్పాను. అయితే అనుకున్నట్లుగా కాకుండా ఏ ఇద్దరో, ఏ నలుగురో బలహీనమైన వారు ఎంపిక కావచ్చు.. కానీ పాదర్శకంగా నియామకం జరిగింది కాబట్టే తనకు అవకాశం వచ్చిందని భావిస్తాడు. తన స్కిల్స్ పెంచుకుని బాగా పని చేయడానికి ప్రయత్నిస్తాడు.

### టెక్నాలజీతో వేగవంతమైన పాలన..

ఇప్పుడు ఆదాయపు పన్ను మదింపు ఉంది. చాలా ఫిర్యాదులు వచ్చాయి. అక్కడ అవినీతికి అవకాశం ఉంది. కాబట్టి మేము దాన్ని సాంకేతికతతో అనుసంధానించాము. ఈ రోజు ముంబైలో ఫైల్ అయిన ఆదాయపన్ను గౌహతి, చెన్నై, కొచ్చి ఎక్కడైనా వుండొచ్చు.ఈ విషయం ఎవరికీ తెలియదు. అందువల్ల ఎలాంటి అవినీతికి తావులేకుండా పనులు జరుగుతాయి.. దీంతో ప్రజలకు విశ్వాసం ఏర్పడుతుంది. కాబట్టి మేము డిజిటల్ విధానాన్ని ఉపయోగిస్తున్నాం. మేము పనుల్లో మానవ జోక్యాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తున్నాం. ఇప్పుడు మనకు %+వవీ% పోర్టల్ ఉంది. మీరు %+వవీ% పోర్టల్‌కి రండి%ొ% ప్రభుత్వం ఏ కొనుగోలు చేసినా %+వవీ% పోర్టల్ లో ఉంటుంది. ఈ పోర్టల్ తో వేగంగా, నాణ్యతతో కూడిన సేవలు అందుబాటులోకి వచ్చాయి. కాబట్టి మేము కలిగి ఉన్న ఆన్‌లైన్ మెకానిజం, సౌకర్యవంతమైన కార్యాచరణ అన్ని విషయాల మంచి ఫలితం ఇస్తుందని నమ్ముతున్నాను.

### కరోనా సంక్షోభంలో అండగా ఉన్నాం..

మేము 1 రూపాయి పంపితే 15 పైసలు మాత్రమే ప్రజలకు చేరుకుంటాయి అని కొందరు ప్రధానులు అన్నారు. అలా మధ్యమధ్యలో ఎవరో ఒకరు ప్రజాధనం తింటారు. కానీ ఇప్పుడు డైరెక్ట్ బెనిఫిట్స్ ట్రాన్స్ ఫర్ చేస్తున్నాం. మేము 1 రూపాయి పంపితే 100 పైసలు ప్రజలకు అందుతాయి. కాబట్టి సామాన్య పౌరుడు కూడా తనకు దక్కాల్సింది సంపూర్ణంగా దక్కిందని భావిస్తాడు. కరోనా సంక్షోభ సమయంలో కూడా దేశం పూర్తిగా ప్రభుత్వానికి అండగా వుంది%ొ% ప్రజలు దేశం పెద్ద సంక్షోభం ఉందని నమ్మారు%ొ% మనలాంటి వారు కష్టపడి పనిచేస్తే దేశానికి మేలు జరుగుతుందని భావించారు.

### ప్ర) ఈడీ, సీబీఐ దుర్వినియోగంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీనికి మీరేమంటారు?

జవాబు: నేను ఆశ్చర్యపోయాను. రైల్వేలో టికెట్ కలెక్టర్ పనిని ఉదాహరణ తీసుకుందాం. అతను టిక్కెట్లను ఎందుకు తనిఖీ చేస్తాడు? మనం నిజాయితీ లేనివాళ్లమా? అని కూడా కొందరు అడగవచ్చు. కానీ టిక్కెట్లను తనిఖీ చేసే బాధ్యత టికెట్ కలెక్టర్ దే. అదేవిధంగా ఈడీ లేదా సీబీఐ సృష్టించబడ్డాయి%ొ% వారి బాధ్యతలు వారికి ఉన్నాయి. ప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాల కోసం వారిని ఆపకూడదు. వారి పనిలో ఎటువంటి ఆటంకాలు ఉండకూడదు. వారు స్వతంత్రంగా పనిచేసేందుకు అనుమతించాలి. టికెట్ కలెక్టర్ ను అనుమతించినట్లే, వారిని కూడా అనుమతించాలి. రెండోది ఈడీ అవినీతికి వ్యతిరేకంగా అనేక రకాల కేసులు నమోదు చేసింది.. అది ప్రభుత్వ అధికారులైనా లేదా డ్రగ్ మాఫియా అయినా. ఈడీ కేసుల్లో కేవలం 3 శాతం మంది మాత్రమే రాజకీయాలతో ముడిపడి ఉన్నారు. మిగతా 97% శాతం తమ పనిలో నిజాయితీగా వ్యవహరించకపోవడంతోనే పట్టుబడ్డారు. ఇలా చాలామంది అధికారులు ఉద్యోగాన్ని కోల్పోయి ఇంటికి వెళ్లిపోతే మరికొందరు జైలుకు వెళ్లారు. దీని గురించి మాత్రం ఎవరూ మాట్లాడరు.

### అవినీతిని నిర్మూలించేందుకు ఆ సంస్థల ఏర్పాటు..

దేశంలో అవినీతిని నిర్మూలించేందుకు గత ప్రభుత్వాలే పలు సంస్థలను ఏర్పాటుచేసాయి. మేము కాదు. అయినా.. పని చేయకపోతే ప్రశ్నించాలి కాని పని చేస్తున్నారని ప్రశ్నించడం ఏమిటి. ఇది లాజికల్ గా అనిపించడంలేదు. 2014కి ముందు ఈడీ (పిఎమ్ఎల్ఎ) 1800 కంటే తక్కువ కేసులను నమోదు చేసింది. ఆ సమయంలో ప్రభుత్వమే అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొనేది. కానీ 2014 తర్వాత మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ పదేళ్లలో ఈడీ 5000కు పైగా కేసులు పెట్టింది. ఇది దాని సామర్థ్యాన్ని, పనితీరును తెలియజేస్తుంది. 2014కి ముందు కేవలం 84 సోదాలు నిర్వహించారు. అంటే అంత పెద్ద డిపార్ట్‌మెంట్ నిద్రపోతోంది.

### స్వతంత్రంగానే ఉండాలని చెప్పాం..

2014 నుండి 7000 సోదాలు జరిగాయి. 2014కు ముందు సుమారు రూ.5000 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేశారు. 2014 తర్వాత రూ.1.25 లక్షల కోట్ల ఆస్తులను అటాచ్ చేశారు. ఇది దేశ ఆస్తి. ఇప్పుడు చెప్పండి ఈడీ ట్రాక్ రికార్డ్ మనకు ఏమి చెబుతుంది? ఈడీకి ట్రాక్ రికార్డు దాని సామర్థ్యం, స్వతంత్రంగానే ఎంత పెద్ద స్థాయిలో పనిచేస్తుందో తెలియజేస్తుంది. మనం దేశం నుండి అవినీతిని తొలగించాలనుకుంటే అందుకోసం ఏర్పాటుచేసిన సంస్థలను స్వతంత్రంగా పని చేయడానికి మనం అనుమతించాలి. రాజకీయ నాయకులు ఇలాంటి సంస్థల్లో వేలు పెట్టకూడదు. అందుకే నేను ప్రధానమంత్రి అయినప్పటికీ ఈడీ పనిని అడ్డుకునే హక్కు నాకు లేదు.

## కాంగ్రెస్ ను గెలిపించండి పసుపు బోర్డు తెస్తా :రేవంత్ రెడ్డి

నిజామాబాద్: సెప్టెంబర్ 17లోపు చక్కెర పరిశ్రమను పునరుద్ధరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నిజామాబాద్ పాత కలెక్టరేట్ మైదానంలో కాంగ్రెస్ పార్టీ నేడు నిర్వహించిన 'జనజాతర' సభలో ఆయన ప్రసంగిస్తూ, పసుపు బోర్డు ఏర్పాటుపై మోదీ ఇచ్చిన ప్రకటనలో ఎక్కడా నిజామాబాద్ పేరు లేదన్నారు. నిజామాబాద్‌లోనే బోర్డు ఏర్పాటు అని స్పష్టంగా చెప్పకుండా నోట్ విడుదల చేశారని విమర్శించారు. ఎన్నికలు అయ్యాక బోర్డును ఎక్కడ ఏర్పాటు చేస్తారో తెలియదన్నారు.

నిజామాబాద్ నుంచి 2014లో ఎంపీగా గెలిచిన కవిత ఏం చేశారో చెప్పాలని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ నేత ధర్మపురి అర్వింద్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నిజామాబాద్ ప్రజలను వీరిద్దరూ మోసం చేశారని విమర్శించారు. ఈ నియోజకవర్గానికి కవిత ఏం చేశారు? అని ప్రశ్నించారు. అందుకే నిజామాబాద్ ప్రజలు ఆమెను ఓడించారన్నారు. కవిత ఎంపీగా ఉన్నప్పుడు ఇక్కడి రైతులను పట్టించుకోలేదన్నారు.

మరోవైపు ధర్మపురి అర్వింద్ స్పైసిస్ బోర్డు తీసుకువచ్చి పసుపు బోర్డుగా చెబుతున్నారని మండిపడ్డారు. ఇక్కడి రైతులు అందరూ ప్రతి విషయాన్ని గమనిస్తున్నారన్నారు. ఇండియా కూటమి గెలిస్తే పసుపు బోర్డు తీసుకు వస్తామని హామీ ఇచ్చారు. సెప్టెంబర్ 17లోగా బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీచేసి వారి రుణం తీర్చుకుంటామని పేర్కొన్నారు. నిజామాబాద్ లోక్ సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డికి ఓటు వేస్తే రేవంత్ రెడ్డికి వేసినట్లేనని%ొ% ఇచ్చిన హామీలు నెరవేర్చే బాధ్యత తనదే అన్నారు.

%ప్రధాని నరేంద్ర మోదీ మతాల మధ్య చిచ్చుపెట్టేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. మతాలను కూడా రాజకీయాలకు బీజేపీ వాడుకుంటోందని ఆరోపించారు. వరి వేస్తే ఉరి అని చెప్పిన కేసీఆర్ తన ఫాంహౌస్‌లో మాత్రం వరి వేశారని గుర్తు చేశారు. రైతులు ఎంత పంట అయినా పండించవచ్చునని%ొ% ధాన్యం కొనుగోలు చేసే బాధ్యత తమదే అన్నారు. నిజామాబాద్ అంటే తనకు ప్రత్యేకమైన అభిమానం ఉందన్నారు.

## ఆగస్టు 15లోపు రుణమాఫీ చేయకపోతే సీఎంకు రాజీనామా చేస్తారా: హరీష్ రావు



రాష్ట్రంలో ఆగస్టు 15లోపు రుణమాఫీ చేయకపోతే రేంవత్ సీఎం పదవికి రాజీనామా చేస్తారా అని మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ విసిరారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అంటే మోసం, నమ్మక ద్రోహమని ఫైర్ అయ్యారు.

ఇచ్చిన హామీ మేరకు ఇప్పటి వరకు రైతుబంధు కూడా పూర్తి చేయలేదంటూ ధ్వజమెత్తారు. అది పూర్తి కాకముందే కొత్తగా ఆగస్టులోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామంటూ హామీ ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తమను ఎందుకు ఓడిస్తారంటూ రేంవత్ అడుగుతున్నారని.. కాంగ్రెస్‌ను ఓడగొట్టేందుకు వంద కారణాలున్నాయని స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఓడించరా.. అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ సాధ్యం కాని హామీలిచ్చి%ొ% గత ఎన్నికల్లో గెలిచిందన్నారు. లోక్ సభ ఎన్నికల కోసం ఇప్పుడు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇస్తుందన్నారు.

## పదేళ్లలో కరీంనగర్ కు కేసీఆర్ ఏం చేశారో చెప్పాలి.. బండి సంజయ్

పదేళ్లు అధికారంలో ఉండి కరీంనగర్ కు కేసీఆర్ ఏం చేశారో చెప్పాలని కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ ప్రశ్నించారు. కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ%ొ% పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడిందని.. సర్పంచ్ లను సైతం బిచ్చగాళ్లను చేశారంటూ ఎంపీ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజల కష్టాలను ఏనాడు పట్టించుకోకుండా ఫామ్ హౌజ్ లో పడుకున్న కేసీఆర్.. నన్ను ఓడించేందుకు కరీంనగర్ కు వస్తున్నాడట అంటూ ఎద్దేవా చేశారు.

గ్రామాల్లో అప్పులు చేసి మరీ అభివృద్ధి చేసిన సర్పంచ్ లకు బిల్లులు విడుదల చేయకుండా వారి ఆత్మహత్యలకు ఎవ్వరూ కారణం అయ్యారో అందరికీ తెలుసన్నారు. బూటకపు హామీలతో కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని.. ఇప్పటివరకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. లోక్ సభ ఎన్నికల్లో రైతులను మభ్య పెట్టి ఓట్లు కొల్లగొట్టేందుకు ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ అంటూ ప్రచారం చేస్తోందని ఆరోపించారు.

## ఖర్గేతో భట్టి విక్రమార్క, పొంగులేటి భేటీ

ఖమ్మం కాంగ్రెస్ లోక్ సభ సీటు విషయంలో ఇంకా క్లారిటీ రాలేదు. ఖమ్మం లోక్ సభ సీటుపై పట్టుదలతో సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ సీటు కోసం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పట్టుదలతో ఉన్నారు. తన సోదరుదు ప్రసాద్ రెడ్డికి సీటు కావాలని ఆయన పట్టుబడుతున్నారు. మరోవైపు ఇదే సీటు కోసం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క కూడా పట్టుదలతో ఉన్నారు. తన భార్య నందినికి లేదా రాయల నాగేశ్వరరావుకు టికెట్ ఇవ్వాలని కోరుతున్నారు.

ఈ నేపథ్యంలో ఖమ్మం పంచాయతీ కాంగ్రెస్ ట్రబుల్ షూటర్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వద్దకు చేరింది. మల్లు భట్టి, శ్రీనివాస్ రెడ్డిలను డీకే శివకుమార్ తన వద్దకు పిలిపించుకున్నారు. బెంగళూరులో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భేటీ అయ్యారు. తొలుత ఇద్దరు నేతలతో విడివిడిగా సమావేశమై చర్చించిన ఖర్గే.. తర్వాత ఇద్దరి నేతలతో అభ్యర్థి ఎంపికపై చరిస్తున్నారు. ఖమ్మం టికెట్ తమ కుటుంబీకుల కోసం పట్టు పడుతున్న ఇద్దరు మంత్రుల.. పోటా పోటీగా ప్రయత్నిస్తున్నారు. ఈ భేటీ తర్వాత ఖమ్మం ఎంపీ అభ్యర్థిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు కోర్టులో చుక్కెదురు

ప్రతిరోజు వైద్యుడిని సంప్రదించేందుకు పిటిషన్ దాఖలు చేసిన కేజ్రీవాల్
కేజ్రీవాల్ పిటిషన్‌ను తిరస్కరించిన రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు
అవసరమైతే ఎయిమ్స్ నిపుణులతో మెడికల్ బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశాలు

ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టులో చుక్కెదురైంది. మద్యం పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆయన ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. తనకు తన భార్య సునీతా కేజ్రీవాల్ సమక్షంలో ప్రతిరోజు 15 నిమిషాల పాటు తన వైద్యుడిని సంప్రదించేందుకు అనుమతించాలని, డాక్టర్ కన్సల్టేషన్‌తో ఇన్సులిన్ తీసుకుంటానని కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది.

జైల్లో ఉన్న వారందరికీ ఓకే నిబంధన వర్తిస్తుందని... జైలు డాక్టర్లు అవసరమైన వైద్యం అందిస్తారని పిటిషన్‌ను విచారించిన కోర్టు తెలిపింది. అదే సమయంలో అవసరమైతే ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (%ూ××మీ%) నిపుణులతో కలిపి ఓ మెడికల్ బోర్డును ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని తీహార్ జైలు అధికారులను ఆదేశించింది. ఈ మేరకు రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు జడ్జి కావేరి బవేజా ఆదేశాలు జారీ చేశారు.

## మణుగూరులో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు కామ్రేడ్ లెనిన్ 154వ జయంతిని పురస్కరించుకుని మణుగూరు ఐ ఎఫ్ టి యు కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ 54వ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా వాడవాడలా ఎర్రజెండా రెపరెపలాడాలని అన్నారు, దున్నేవాడికే భూమి కావాలని పీడిత తాడిత ప్రజా సమస్యల విముక్తి కోసం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నిరంతరం ప్రజా ఉద్యమాలను నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు,ఈ సందర్భంగా ఆయన బృందం పాటలు పాడుతూ అమరులకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, పి ఓ డబ్ల్యు డివిజన్ నాయకురాలు పెదగొని ఆదిలక్ష్మి, కొడెం రాధ, కణతాల ధనలక్ష్మి,యన్ నారాయణ, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు సాధన పల్లి రవి, మోటారు వర్కర్స్ యూనియన్ నాయకులు మిడిదొడ్ల భద్రయ్య ,సింగరేణి ఓబి వర్కర్స్ యూనియన్ నాయకులు పెనుగొండ నాగార్జున ఎండి అన్వర్, ఆర్టీసీ హైర్ బస్సు డ్రైవర్ల సంఘం నాయకులు మిడిదొడ్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్థివదేహానికి నివాళులర్పించిన మలి దశ ఉద్యమకారుడు కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షుడు వర్ర వెంకట్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకీర్/హాలియా

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంహాలియా మున్సిపాలిటీ స్థానిక 3వ వార్డు ఈరోజు (22-4-2024) తెల్లవారుజామున1-45గంటల కు మిర్యాలగూడ నియోజకవర్గం దామర చర్ల దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో స్వర్గస్తులయ్యారని తెలియజేయడానికి చింతిస్తూ వారి స్వగృహంలో కీర్తిశేషులు దేవర బోయిన కృష్ణయ్య ( ది లారీ ఓనర్స్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు హాలియా పట్టణం ) పార్థివదేహానికి పూలమాలవేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు హాలియా మున్సిపల్ బిఆర్ఎస్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ నల్లగొండ జిల్లా కౌన్సిలర్ ఫోరం చైర్మన్ వర్ర వెంకటరెడ్డి, సీకే యూత్ అధ్యక్షులు బండి రమేష్, పేర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు

## అనుముల ప్రాజెక్ట్ పరిధిలో బేటి బచావో బేటి.పడావో కార్యక్రమం






ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకీర్/ నాగార్జున సాగర్ నియోజక వర్గం/హాలియా

నల్లగొండ జిల్లా అనుముల మండలం అనుముల ప్రాజెక్టు పరిధిలోని హాలియా సెక్టర్ సంబంధించిన7వ, 8వ, 9వ ,వార్డులకు సంబంధించిన టీచర్స్ కు మీటింగు ఏర్పాటు చేసి సిడిపిఓ ,ఏసీ డిపిఓ, పద్మావతి సువర్ణ ఫ్యామిలీ సర్వే గురించి టీచర్స్ తో రివ్యూ చేయడం జరిగింది అలాగే బేటి బచావో బేటి పడావో ప్రోగ్రాం చేయడం జరిగింది బాల్యవివాహాలు అక్రమ రవాణా బాలకార్మికత వ్యవస్థపై చెప్పడం జరిగింది, అలాగే టోల్ ఫ్రీ నెంబర్స్ 1098 ,100 ,181 ప్రాముఖ్యతపై తెలియజేయడం జరిగింది, ప్రీ స్కూల్ అస్సెస్మెంట్ గురించి పిల్లల యొక్క స్టేటస్ గురించి చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి టీచర్స్ మంజుల, కవిత ,పద్మమ్మ, భవాని, గోవిందమ్మ, హనీమి, పిల్లలు తల్లులు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం.పొదెం వీరయ్య.



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరయ్య ఆహ్వానం మేరకు పాల్వంచ బిఆర్ఎస్ నాయకులు కిలారునాగేశ్వరరావు కనగాల బాలకృష్ణ తదితరులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వారి క్యాంపు కార్యాలయంలో పొదెం వీరయ్య ని కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసే దిశగా మనందరం ప్రయత్నం చేద్దామని దానికి మీ సహాయ సహకారాలు అందించాలని కోరారు స్పందించిన కిలారునాగేశ్వరరావు మీతో కలిసి ప్రయాణం చేయడం చాలా సంతోషకరమైన విషయమని ఈరోజు నుండి మీతో కలిసి ప్రయాణం చేయడానికి సిద్ధంగా ఉన్నామని మహబూబా బాద్ మరియు ఖమ్మం నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం మనందరం కలిసికట్టుగా ప్రయాణం చేద్దామని రాబోయే రోజుల్లో భారత దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చేయడానికి మన వంతు కృషి చేద్దామని ఈ రెండు పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి మనందరం ముందుకు సాగుదామని రాబోయే రోజుల్లో వివిధ సంఘాల నాయకులను కలుపుకొని కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దానికోసం కృషి చేద్దామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు కనకాల బాలకృష్ణ. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరియాల రవికుమార్. పరిమి శ్రీనివాసరావు.రసూల్. తమ్ముళ్ల వెంకటేశ్వరరావు.రైతు నరసింహారావు.మహిళా సరిత.వాసిరెడ్డి సంభశివరావు.వరుణ్ బసవరాజు శీను.పసిమా.హాసీమ. తదితరులు పాల్గొన్నారు.

# కొండ విశ్వేశ్వర్ రెడ్డి నామినేషన్ కు భారీగా తరలిన బీజేపీ శ్రేణులు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం నుంచి బీజేపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి గణపురం వెంకటయ్య గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ అధ్యక్షతన చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ పార్టీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి నామినేషన్ కు కుల్కచర్ల మండల బీజేపీ శ్రేణులు భారీగా తరలినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల నుంచి కార్యకర్తలు, ఓటర్లు కనీవిని ఎరగని రీతిలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి నామినేషన్ వేయడానికి జన నేతకు మద్దతుగా మండలం నుంచి భారీగా తరలి రావడం జరిగిందని అన్నారు.చేవెళ్ల గడ్డమీద ఎంపి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణిని ప్రైవేటీపరం కాకుండా చూసే పారీ:బి ఆర్ ఎస్ పార్టీ మాత్రమే



తెలంగాణ గళం వినిపించి పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకల ఉంటా పెద్దపెల్లి బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

ప్రజా గొంతుక. :

మంచిర్యాల జిల్లా సోమవారం పెద్దపల్లి.బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్.నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్కె7 గనుల వద్ద కార్మికులతో గేట్ మీటింగ్ లో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు తో సింగరేణి కార్మికులను కలిసి శ్రీరాంపూర్ కాలనీ నుండి కొత్త రోడ్ వరకు వాణిజ్య వ్యాపారులను, నస్పూర్ టౌన్ షిప్ లో వాణిజ్య వ్యాపారులను ప్రజలను కలిసి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో.బి ఆర్ ఎస్ ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరినారు


అనంతరం. కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ



తెలంగాణ రాష్ట్ర వచ్చిన తర్వాత కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత సింగరేణి కార్మికుల అనేక సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న అనేక సమస్యలను గుర్తించి పరిష్కారించిన నాయకుడు కెసిఆర్ సింగరేణి కార్మికులు ఉద్యమ సమయంలో తెలంగాణ వచ్చిన తర్వాత అనేక సమస్యలు పరిష్కారం చేసినారు రానున్న ఎన్నికల్లో కార్మికుల పక్షాన కేంద్రంలో ఉన్న బిజెపి సింగరేణి ని ప్రైవేటీకరణ చేస్తున్న క్రమంలో బీఆర్ఎస్ పార్టీ అంటేనే ఈ రాష్ట్రం యొక్క హక్కులను ఈ ప్రాంత అభివృద్ధిని కాంక్షిస్తూ ఏర్పడిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ కాబట్టి ఈ పరిశ్రమను కాపాడుకోడానికి ఈ సంస్థలో పని చేస్తున్న కార్మికుల హక్కులు కావచ్చు, గతం ఉన్న , ఇన్కమ్ టాక్స్ ఎగ్జిబిషన్, కార్మికుల ఇల్లు స్థలాలు కావచ్చు కాంట్రాక్టు కార్మికుల ఇల్లు, డిపెండెంట్ లో సూటెబుల్ ఉద్యోగాలు, ఫించన్, సమస్యలు కావచ్చు

ఈ సమస్యలపై చిత్తశుద్ధితో పని చేసే పార్టీ బీఆర్ఎస్ గతంలో కార్మిక సంఘం ద్వారా సింగరేణి కార్మికుల అనేక సమస్యలకు పరిష్కారించిన పార్టీ నేను కూడా మీ సింగరేణి కార్మికుడిగా 26 సంవత్సరాలు కార్మికుడిగా పని చేసిన అనుభవం ఉండి ఎమ్మెల్యే గా మంత్రి గా అనుభవం ఉన్న నాకు ఒక్కసారి అవకాశం ఇస్తే సింగరేణి కార్మికుల పక్షాన ఓ ప్రశ్నించే గొంతుకల పని చేసి మీకు అండదండగా ఉంటానని, కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరినారుఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు విజిత్ రావు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు..

## గోపరాజు పల్లి లో. భారీ వర్షం తడిసి ముద్దయిన మార్కెట్.



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 22 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి.

ఆదివారం రాత్రి అకాల వర్షం వల్ల రైతులకు తీవ్ర నష్టం జరిగింది సాయంత్రం వరకు ఎండ తీవ్రత ఉండి అనుకోకుండా వర్షం రావడం వల్ల మార్కెట్లో పోసిన ధాన్యం తడిసి ముద్దయింది. తడిసిన ధాన్యాన్ని చూసి రైతులు లబోదిబోమని బోరున విలపించారు వెంటనే ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అదే గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త సంగిశెట్టి క్రిస్టఫర్ ప్రభుత్వాన్ని కి విజ్ఞప్తి.చేశారు

## ఆర్థిక సహాయం అందించిన బుసి రెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకీర్ /నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం గర్నెకుంటలో నివసించే రజిత బొంగరాల మరణించిన విషయం తెలుసుకుని వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, పెద్దవూర మండలం,గర్నెకుంట గ్రామ వాస్తవ్యులు అయినటువంటి రజిత బొంగరాల అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకుని వారిని,వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ శాగం శ్రావణ్ కుమార్ రెడ్డి,చింతపల్లి తాజా మాజీ సర్పంచ్ ప్రభావతి సంజీవరెడ్డి మాజీ యంపిపి %d% మాజీ తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్ర రామిరెడ్డి,గడ్డం సజ్జన్,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి,వంగాల భాస్కర్ రెడ్డి, తేరా అఖిల్ రెడ్డి మరియు గర్నెకుంట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు....

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్

ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకీర్ /నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం. పెద్దవూర మండలం పాల్తి తండ గ్రామం వాస్తవ్యులు పాల్తి భాష నాయక్ కుమార్తె (జ్యోతి-పవన్ కళ్యాణ్) వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ఆర్థిక సాయం అందజేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ వారితో పాటునాగార్జునసాగర్ నియోజకవర్గ బిజెపి ఎస్టీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పాల్తి శంకర్ నాయక్, యువమోర్చా అసెంబ్లీ కన్వీనర్ కడియం సైదులు కుంటిగొర్ల రాజశేఖర్, మరియు ఫీల్డ్ అసిస్టెంట్ పాల్తి హరిలాల్ నాయక్, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ పాల్తి రాంబాబు నాయక్,అంగోత్ సేవ నాయక్ దేగవత్ జగన్ నాయక్,గ్రామ పెద్దమనిషి పాల్తి మఖున నాయక్, వాడు మెంబర్ పాల్తి రాందాస్ నాయక్, నేనవాత్ పులు నాయక్ నేనావత్ శ్రీను



నాయక్, పాల్తి మొయిలాల్ పాల్తి చందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య.

ప్రజా గొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు ఏప్రిల్ 22 : ఈనెల 24వ తారీఖున ఇంటర్మీడి యట్ ప్రథమ , ద్వితీయ పరీక్ష ఫలితాలు విడుదల అవుతున్న దృష్ట్యా ,విద్యార్థులు పరీక్షలో ఫెయిల్ అయితే,తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోను కాకూడదని,తిరిగి మళ్లీ పరీక్ష రాసి పాస్ అయ్యే అవకాశాలు ఉన్నాయని, ఆత్మహత్యలకు పాల్పడకూడదని, విద్యార్థులు మనో ధైర్యంతో మానసిక ఒత్తిడిని జయించాలని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఒక ప్రకటన లో జిల్లాలోని విద్యార్థులందరికీ పిలుపునిచ్చారు.

ఎవరైనా విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి అయినట్లయితే వారు జిల్లాలో అందిస్తున్న టెలి మానస సేవలను ఉపయో గించు కోవాలని,వారు వెంటనే టోల్ ఫ్రీ టెలి మానస కాల్ సెంటర్ 14416 నంబర్ కు కాల్ చేసి సంప్రదించాలని లేదా ములుగు జిల్లా ఆస్పత్రిలో మానసిక ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని,వారిని సంప్రదించా లని వారికి కౌన్సిలింగ్ సేవలు ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పరీక్ష ఫలితాల పట్ల వారిని మానసిక ఒత్తిడికి గురి చేయవద్దని,పిల్లల పట్ల వారు బాధ్యతాయుతంగా ఉండి వారికి మనోనిబ్బరాన్ని, ధైర్యాన్ని, కలిగించాలని టేలి మానస టోల్ ఫ్రీ నెంబర్ నీ ఉపయోగించుకోవాలని తెలిపారు.



## ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి :: ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

ప్రజాగొంతుక న్యూస్/ ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు ఏప్రిల్ 22 : ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారు లను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన (18) దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ తెలిపారు.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ శ్రీనివాస్ కుమార్, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, డి ఎం సివిల్ సప్లయి రాంపతి, ఎల్ డి ఎం రాజ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ చందర్, డి ఈ ఓ పాణిని, ఇతర అధికారులు, అర్జిదారులు పాల్గొన్నారు.



# ఆకస్మికంగా మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్





-:రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని విక్రయించుకోవాలి

-:ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన

-:అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగవంతం చేయాలి

-:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**తరిగొప్పుల, ప్రజా గొంతుక న్యూస్**

జనగామ జిల్లా తరిగొప్పుల మండలంలోనీ తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రికార్డు రూంను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి, వివరాలు తహసిల్దార్ కిష్టయ్య ను అడిగి తెలుసుకున్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల గురించి ఆరా తీశారు. అంతేకాకుండా పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ధరణికి సంబంధించిన దస్త్రాలను తనిఖీ చేసి, సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం మండలంలోని (కేజీబీవీ) కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను సందర్శించి, అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను పరిశీలించారు. తాగునీరు, మరుగుదొడ్లు, ప్రహారీ గోడ, గేట్, విద్యుత్, తదితర మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. మధ్యాహ్న భోజన పథకం కింద పిల్లలకు అందించే భోజనం గురించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనాన్ని చిన్నారులకు అందించాలని సిబ్బందికి సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించి, ధాన్యం తేమ శాతం (17%)గా ఉండాలని వివరించారు. దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర (ఏ గ్రేడ్ - రూ. 2203, కామన్ గ్రేడ్ - రూ. 2183) పొందాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, తహసిల్దార్ కిష్టయ్య, ఆర్.ఐ రవీందర్, సి.ఎ స్వప్న, ఏ ఈ ఓ ప్రశాంత్, అనుష, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో 15 లక్షల రూపాయలు సీజ్ చేసిన పోలీసులు

ప్రజాగొంతుక/హుజురాబాద్/జమ్మికుంట

ఎలక్షన్ కోడ్ లో భాగంగా సోమవారం గ్రీన్ మార్కెట్ రోడ్డులో వాహనాల తనిఖీలు నిర్వహించిన పట్టణ సీఐ వరగంటి రవి. పోలీస్ సిబ్బంది ఇట్టి వాహన తనిఖీలలో జమ్మికుంట. మోత్కులగూడెం కు చెందిన. పొనగంటి సురేష్ అను వ్యక్తి వద్ద పదిహేను లక్షల రూపాయలు పోలీసులు పట్టుకున్నారు. ఇట్టి నగదును జమ్మికుంట సీఐ వరగంటి రవి. హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు అప్పజెప్పారు. అనంతరం పట్టణ సీఐ మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించి ఒక వ్యక్తి దగ్గర 50 వేల రూపాయల కంటే ఎక్కువ కలిగి ఉండరాదని తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగార్జున సాగర్ బి జె పి నియోజక వర్గ ఎస్ టీ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ పాల్తి శంకర్ నాయక్



ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకీర్/ నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం పాల్తి తండ గ్రామ పంచాయతీలో మాబాబాయ్ పాల్తి భాష నాయక్ కూతురు చెల్లెమ్మ జ్యోతి %డ% బావ పవన్ కళ్యాణ్ నాయక్ కు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి తను అందుబాటులో లేకున్నా నూతన దంపతులను పాల్తి శంకర్ నాయక్ ద్వారా వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందజేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ బిజెపి ఎస్టీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పాల్తి శంకర్ నాయక్, మరియు ఫీల్డ్ అసిస్టెంట్ పాల్తి హరిలాల్ నాయక్,మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ పాల్తి రాంబాబు నాయక్,అంగోత్ సేవ నాయక్ దేగవత్ జగన్ నాయక్,గ్రామ పెద్దమనిషి పాల్తి మఖున నాయక్, వాడు మెంబర్ పాల్తి రాందాస్ నాయక్, నేనవాత్ పులు నాయక్ నేనావత్ శ్రీను నాయక్, పాల్తి మొయిలాల్ చందర్ నాయక్, బాణవత్ రతన్ లాల్, బాబురావు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని అంగరిగూడెం, చొప్పాలా, రేగుళ్ళ, గొల్లగూడెం గ్రామాలలో నిన్న ఉరుములు గాలి దుమ్ముతో కురిసిన వర్షానికి కూలిపోయిన ఇల్లులను పైకప్పులను పరిశీలించి, అదేవిధంగా పిడుగుపాటుకు మృతి చెందిన గోగు రాంబాబు రైతు కు చెందిన రెండు ఎడ్లను,సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు లిసయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎవరు అధైర్య పడొద్దు అని వారికి జరిగిన నష్టాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చూస్తామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలోమండల నాయకులు ఎర్ర సురేష్,భూక్య అర్జున్ గారు, భూక్య రామదాసు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు పోదెం ను మర్యాదపూర్వకంగా కలిసిన తెల్లం



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

భద్రాచలంలో పోదెం వీరయ్య క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానం కార్యక్రమంలో పాల్గొన్న ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్



ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకీర్ నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా అనుముల గ్రామం లో ముదిరాజ్ సంఘం నాయకులు పిట్టల ఏడుకొండలు - నాగమణి కుమార్తె చి“పూజిత ప్రధానం కార్యక్రమంలో పాల్గొని పూజిత ని ఆశీర్వదించిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్

వారితో పాటు మున్నూరు కాపు సంఘం జిల్లా ఉప అధ్యక్షులు తుమ్మరగోటి రమేష్, పిట్టల సాయి, పిట్టల శివ, రావుల రాంబాబు (పరల్స్) మోకారాల అనిల్, పిట్టల విజయ్, పొట్టిపాక కళ్యాణ్ గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో సీట్లు సాధించిన అనుముల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు



ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకీర్ /హాలియా

నల్లగొండ జిల్లా అనుముల మండలం అనుముల ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి గురుకుల ప్రవేశం మొత్తం పదిమంది విద్యార్థులు సాధించినారు,వారికి ప్రధానోపాధ్యాయులు అభినందనలు తెలుపుతూ వారికి టీసీలు మరియు స్టడీ కండక్టర్ ఈరోజు అందజేశారు,ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రుడు నాయక్ ఉపాధ్యాయులు, లోక్యనాథ్,మధు,రజిత, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండ హనుమాన్ పౌండేషన్



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి 6వ వార్డ్ కు చెందిన నిరుపేద కుటుంబం ఐన పోలోజు బ్రహ్మచారి వారి కూతురు వివాహానికి హనుమాన్ పౌండేషన్ చైర్మన్ కొండూరి ధర్మేంధర్ గౌడ్ క్వింటల్ 25 కేజీల బియ్యం అందజేశారు.బ్రహ్మచారి కుటింబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ పౌండేషన్ టిం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వీర హనుమాన్ విజయ యాత్రను జయప్రదం చేయండి




టియుడబ్ల్యూజె (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి గుడిపల్లి శ్రీనివాస్
షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

వీర హనుమాన్ విజయాత్రను జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టి యు డబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యదర్శి గుడిపల్లి శ్రీనివాస్ కోరారు. సోమవారం షాద్ నగర్ లో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించ నున్న వీర హనుమాన్ విజయ యాత్ర వాల్ పోస్టర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గుడిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈ నెల 23 హనుమాన్ జయంతిని పురస్కరించుకొని వీర హనుమాన్ విజయ యాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ యాత్రకు షాద్ నగర్ పట్టణ ప్రజలతోపాటు డివిజన్ లోని వివిధ మండలాల నుండి యువత పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో వీర హనుమాన్ విజయ యాత్రను నిర్వహించేందుకు కృషి చేయాలని కోరారు. వీర హనుమాన్ జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహించే భవ్య విజయ యాత్రలో హిందూ బంధువులందరూ పాల్గొని విజయవంతం చేయగలరని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాఘవేందర్ యాదవ్, కే రమేష్, సవాళ్ల రాజు, విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ సభ్యులు రమేష్, శివ, పాండు,సాయి, మల్లేష్, నందు షేన్ను లు ఉన్నారు.

## నేను ఏ పార్టీ లో చేరలేదు.బిఆర్ఎస్ లోనే ఉన్నాను

బిఆర్ఎస్ నాయకుడు అజ్మీర జోయ్
ప్రజా గొంతుక న్యూస్: శాయంపేట 22/04/24



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కాట్రపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకుడు అజ్మీర్ జొయ్ మాట్లాడుతూ నేను బిఆర్ఎస్ పార్టీలో నే ఉన్నానని, కాంగ్రెస్ పార్టీలో చేరలేదని కాట్రపల్లి మాజీ ఉపసర్పంచ్ అజ్మీర జోయ్ స్పష్టం చేశారు. కావాలని కొందరు తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని అన్నారు. నా మీద బురదల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు తెలంగాణ ఉద్యమం నుండి మాజీ తొలి స్పీకర్ మధుసూదన చారి ఆశీస్సులతో ఉప సర్పంచ్ గా సేవలు అందించినట్లు తెలిపారు. చివరి రక్తపు బొట్టు ఉన్నంతవరకు బిఆర్ఎస్ లోనే ఉంటానని తేల్చి చెప్పారు. కొంతమంది ద్రోహులు బిఆర్ఎస్ పార్టీ పదవులు అనుభవించి వారి స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ మారుతున్నారని అన్నారు. అలాంటి నాయకులకు ప్రజలే సరైన సమయంలో బుద్ధి చెప్తారని అన్నారు.

## ప్రీ స్కూల్ డే

అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ స్కూల్ డే కార్యక్రమాలు

ప్రజా గొంతుక న్యూస్/కొల్లాపూర్ ఇంఛార్జి/ఏప్రిల్ 22:-



చిన్నంబావి మండలం అమ్మాయి పల్లి గ్రామం లోని అంగన్వాడి కేంద్రం లో ప్రి స్కూల్ డే నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసీడీఎస్ సూపర్వైజర్ ఆసియా,ఆర్.ఐ.రాములు, పంచాయితీ కార్యదర్శి రాఘవేందర్,లు పాల్గొని వారు మాట్లాడుతూ చిన్నారుల ఎదుగుదలకు అంగన్వాడి సెంటర్ మెదట్టి మెట్టు అని, వారి విద్య బుద్ధులు ఇక్కడి నుంచే ప్రారంభమవుతాయి అని అన్నారు.ఈ కార్యక్రమం లో ఐసీడీఎస్ సూపర్వైజర్ ఆసియా,తో, పాటు అంగన్వాడి టీచర్ సుధారాణి,ఆయా ధర్గమ్మ,చిన్నారుల తల్లిదండ్రులు,తదితరులు, పాల్గొన్నారు.

# భాషా పండితుల కు పదోన్నతులు కల్పించి, టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

గడెల భూపతి, కర్ర శ్రీమతి ల ఉద్యోగ విరమణ సభలో
ఆర్.యు.పి.పి.టి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్...
ప్రజా గొంతుక న్యూస్ రాయికల్






కోరుట్ల బాలికల ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గడెల భూపతి, అల్లీపూర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు కర్ర శ్రీమతి ల ఉద్యోగ విరమణ సభలో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు జగిత్యాల జిల్లా శాఖ పక్షాన జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారు ఉద్యోగ జీవితం లో చేసిన సేవలను, సామాజిక చైతన్యాన్ని, జాతీయ భావాలను, దేశభక్తి ని కొనియాడారు. దేశం గర్వించే ఎందరో దేశభక్తులను తయారు చేసారని, భావి జీవితం దేశ సమగ్రతకు, జాతీయవాదుల నిర్మాణానికీ కృషి చేయాలని కోరారు. సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలని, సుమారుగా గత ముప్పై సంవత్సరాలుగా భాషా పండితులు సమాన పనికి సమాన వేతనం సమాన గౌరవం లభించక వెట్టిచాకిరి శ్రమదోపిడికి గురౌతూ ఆత్మగౌరవం చంపుకొని పని చేస్తున్నారని భాషా పండితుల కు పదోన్నతులు కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం రాయికల్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వాసరి రవి యాదవ్, మనోహరచారీ, టిఆర్టిఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు గుర్రం శ్రీనివాస్ గౌడ్, మండల విద్యాశాఖాధికారి మూలస్థం గంగాధర్, సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీపతి రాఘవులు, గజ్జెల నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ ఉచిత శిక్షణ -ఏరియా జనరల్ మేనేజర్ - ఎం.షాలేం రాజు'

ప్రజా గొంతుక న్యూస్/ ఏప్రిల్ 22/

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియాలోని సింగరేణి కుటుంబాల, మాజీ సింగరేణి ఉద్యోగుల మరియు సింగరేణి ప్రాజెక్ట్ ప్రభావిత పునరావాస, పరిసర గ్రామాల నిరుద్యోగ యువతకు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ కోర్సులపై నిర్వహించే ఉచిత శిక్షణా కోర్సులకు ధరఖాస్తు చేసుకొనవలసినదిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెలేం రాజు తెలియజేశారు.

సింగరేణి సంస్థ ఆధ్వర్యం లో ప్రభుత్వ రీజినల్ డైరెక్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ %ఓ% ఎంటర్ ప్రెన్యూర్షిప్ సహకారంతో మొత్తం 38 వృత్తి కోర్సులలో శిక్షణ ఇవ్వబడునని ఇందులో కాస్మోరాలజీ (మహిళలు), డ్రోన్ టెక్నీషియన్, సోలార్ టెక్నీషియన్, సెల్ టెక్నీషియన్, టూ వీలర్ మెకానిక్, ఆర్క్ గ్యాస్ వెల్డింగ్, కంప్యూటర్ డిటిపి, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ కోర్సులతో పాటు మొత్తం 38 కోర్సులకు దరఖాస్తులు కొరడమైనది అని తెలిపారు. ఒక్క కాస్మోటాలజీ కోర్సుకు మినహా మిగిలిన ఇతర కోర్సులకు డిగ్రీ, డిప్లమా, ఐటిఐ, 10వ తరగతి పాస్ అయి ఉండాలని ఒక్కొక్క బ్యాచ్ కు 20 మందికి శిక్షణ ఇవ్వబడుతుందని, ఆసక్తి కలిగిన కొత్తగూడెం ఏరియా పరిసర గ్రామాలకు చెందిన 18 నుండి 42 వయసున్న యువతి యువకులు తమ దరఖాస్తులను ఆన్లైన్ %ాజజూ% వెబ్ సైట్ ద్వారా నందు 30.04.2024 లోపు దరఖాస్తులు చేసుకొని మరియు ప్రింట్ తీసుకున్న కాపీ, సర్టిఫికెట్స్, కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ యం.వి.టి.సి కార్యాలయం నందు సమర్పించాలని తెలియజేశారు. ఈ యొక్క ఉచిత స్కిల్ డెవలప్మెంట్ కోర్సుల శిక్షణ కాలములో అభ్యర్థులకు ఎటువంటి జీతభత్యములు ఇవ్వబడవు.



ఈ దరఖాస్తులను ఈ నెల చివరి తేదీ అయినటువంటి 30.04.2024 వరకు పొడిగించడం జరిగింది. కావున ఇట్టి అవకాశాన్ని కొత్తగూడెం ఏరియా మరియు సత్తుపల్లి పరిసరప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు తెలియజేశారు.

# బిఆర్ఎస్ కు బిగ్ షాక్

కాంగ్రెస్ పార్టీలో చేరిన మైనార్టీ నాయకుడు.. ఫజల్ రహమాన్
ప్రజాగొంతుక న్యూస్ జమ్మికుంట:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ ఫజలుల్ రహమాన్ తో పాటు ఆ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పోలు బిక్షపతి, పోలు వెంకటేష్, రామన్నపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ గొర్నకొండ రాజు. ఈ రోజు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నివాసములో ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఫజలుల్ రహమాన్ మాట్లాతూ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్. నాయకత్వంలో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీకి పేరు ప్రతిష్టలు తీసుక వస్తామని, కాంగ్రెస్ పార్టీ ఏ బాధ్యతలు అప్పచెప్పిన సమర్థవంతంగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలి వర్కర్స్ లేబర్ యూనియన్ అధ్యక్షుడు ఓల్లాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ హుజురాబాద్ నియోజకవర్గ నాయకుడు



మహమ్మద్ సలీంపాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారపల్లి శ్రీనివాస్, మేడి మహేందర్. తదితరులు పాల్గొన్నారు.

# రామపాలన కావాలంటే రాహుల్‌ను ప్రధానిని చేయండి

రామాలయం నిర్మాణంతో సమస్యలు పోయాయా?..
పేదల కోసం పాలన చేసిన చరిత్ర రామునిది
\శ్రీరాముని ఆదర్శాలు నిలబెట్టేది రాహుల్ గాంధీనే
- కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



దేశంలో శ్రీరాముని పరిపాలన కావాలంటే రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శ్రీరాముని ఆదర్శాలు నిలబెట్టేది, ఆయన నిజమైన వారసుడు రాహుల్‌గాంధీనేనన్నారు. రామాలయం నిర్మాణంతో ప్రజల సమస్యలన్నీ పోయాయా అని ప్రశ్నించారు. గుడి నిర్మాణం చేస్తే సంతోషిస్తానంటూ రాములవారు చెప్పలేదని, ఆయన పేదల కోసం పాలన చేశారని అన్నారు. అదే విధంగా పేదల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న నాయకుడు రాహుల్‌గాంధీ అని చెప్పారు. ఎన్నాళ్లు అధికారంలో ఉన్నామన్నది కాదని, పాలనలో ప్రజలు తృప్తిగా జీవిస్తే అది రామరాజ్యమవుతుందని పేర్కొన్నారు. గాంధీభవన్‌లో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధితో చిట్‌చాట్‌గా మాట్లాడారు. శ్రీరాముని ఆదర్శాలు నిలబెట్టేది రాహుల్‌గాంధీనేనన్నారు. కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్‌లు రాజకీయంగా బతకాలంటే.. జైశ్రీరామ్ అనక తప్పదన్నారు. ఈటల రాజేందర్ రాజకీయ జీవితం.. రాహుల్‌గాంధీ నాయకత్వం ముందు చాలా చిన్నదని చెప్పారు. రాహుల్‌గాంధీ నాయకత్వం, చరిత్ర, రాజకీయం మీద మాట్లాడుతున్న బీజేపీ నేతలు.. ఆయన ముందు చిన్న వ్యక్తులని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం దేశ రాజకీయాలు రాహుల్‌గాంధీ, నరేంద్ర మోదీల చుట్టే తిరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ అన్నారు. అయితే రాహుల్‌కు, మోదీకి చాలా వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు. అద్వాణీ రథయాత్రకు ముందు దేశ ప్రజలతో పాటు గుజరాత్ రాష్ట్ర ప్రజలకు కూడా మోదీ ఎవరో తెలియదన్నారు. అద్వాణీ రథయాత్ర ప్రారంభం అయినప్పుడు మోదీ ఆయన వెనుక ఉండి సేవ చేసేవారని గుర్తు చేశారు. రథయాత్ర పూర్తయ్యాక.. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచారన్నారు. తదనంతర పరిణామాల్లో అద్వాణీ ఆయనను సీల్డ్ కవర్ ద్వారా సీఎంగా ప్రకటించారని చెప్పారు. అనేక రాష్ట్రాలకు సీఎంలను సీల్డ్ కవర్‌లో డిసైడ్ చేసిన నాయకుడు రాహుల్‌గాంధీ అన్నారు. సీఎంలను డిసైడ్ చేసే రాహుల్‌గాంధీకి, సీల్డ్ కవర్ సీఎం.. మోదీకి చాలా తేడా ఉందని ఆయన పేర్కొన్నారు.

గర్వం లేని వ్యక్తి రాహుల్

ప్రధాని కాకముందు ప్రజల కోసం మోదీ ఏ పోరాటాలు చేశారో చెప్పాలంటూ బీజేపీ నేతలను కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ప్రశ్నించారు. ప్రధాని పదవిని చేపట్టే అవకాశం వచ్చి నా.. వద్దనుకున్న రాహుల్ గాంధీ తనకు బదులు మన్మోహన్ సింగ్‌ను ప్రధాన మంత్రిని చేశారని గుర్తు చేశారు. ప్రధానినే నిర్ణయించిన నేత రాహుల్‌గాంధీ అని, అంత పెద్ద కుటుంబం నుంచి వచ్చినా ఆయనలో ఏ మాత్రం గర్వం లేదని కొనియాడారు. సామాన్య జనంతో మమేకమయ్యే నేత రాహుల్‌గాంధీ అయితే.. సోషల్ మీడియాలో తనను తాను మార్కెటింగ్ చేసుకుని ఎదిగిన వ్యక్తి మోదీ అని విమర్శించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ కు14 సీట్లు ఇవ్వండి

తెలంగాణ నుంచి కాంగ్రెస్ కు 14 లోక్‌సభ సీట్లు ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. టికెట్ల కేటాయింపులో కొందరికి అన్యాయం జరగవచ్చని, కానీ అది ఒక్కరి సమస్య మాత్రమేనని ఓ ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు. టికెట్ల కేటాయింపులతోనే సమస్యలు పోవన్నారు.

నేడు బిజినపల్లి లో జరిగే సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని బల్మూర్ మండలం నుండి భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలి రావాలని ఆయన కోరారు.

# రెట్టింపు వేగంతో అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించండి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 31,32,33 వ డివిజన్లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు సుజాత , పైడి మాధవి, జ్యోతి నరసింహారెడ్డి, స్థానిక డివిజన్ అధ్యక్షులు, నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో 85576 ఓట్ల భారీ మెజార్టీతో గెలిపించుకున్నాము. మన నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అభివృద్ధి మరింత వేగవంతంగా జరగాలంటే పార్లమెంటులో కూడా మన నాయకుడే ఉండాలని అప్పుడే నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అభివృద్ధి రెట్టింపు వేగంతో ముందుకు సాగుతుందని మే 13న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి అన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సీనియర్ నాయకులు రవి కాంత్, డివిజన్ అధ్యక్షులు బిక్షపతి ముత్యాలు, స్టాలిన్ రెడ్డి,యాదగిరి గౌడ్, నాయకులు కుమార్ రెడ్డి,గోపాల్ కృష్ణ ముదిరాజ్, దశరథ్, శివ, మైనారిటీ సభ్యులు ఖలీల్, మొయినుద్దీన్ ఎన్ఎంసి మహిళా అధ్యక్షురాలు అర్పిత,మహిళా నాయకులు స్వర్ణ, సరస్వతి, మంజుల, శారదా, హైమావతి,



లక్ష్మి, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, యువకులు మల్లేష్ యాదవ్, ప్రవీణ్,వంశీ, అఖిల్,తదితరులు పాల్గొన్నారు.

# జై బోలో హనుమాన్




షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

ఓ వానర దేవుడా...
ఓ బహుబల ధీరుడా...
ఓ అంజనీ పుత్రుడా...
ఓ శ్రీరాముని భక్తుడా...
ఓ శక్తి సంపన్నుడా...
ఓ హనుమంతుడా ...
ఓ మా భగవంతుడా...
ఓ శక్తి స్వరూపుడా ...
ఓ శ్రీ రాముని భక్తుడా...
ఓ భక్తి సాధకుడా...
ఓ దయ గల దేవుడా...
ఓ ధర్మరక్షకుడా
ఓ దయార్థ హృదయుడా...
ఓ విజ్ఞాన వీరుడా...
ఓ ప్రేమ గల దేవుడా...
ఓ యుగ పురుషుడా...
ఓ ఆరాధ్య దేవుడా...
ఓ హనుమాన్ శ్రీ హనుమాన్
యుగాలు గడిచిపోవచ్చు
తరాలు మారిపోవచ్చు
మీ రామ భక్తిని మరువలేము
భక్తిలో మీకు సాటి లేరెవ్వరు
జై బోలో వీర హనుమాన్
మీ నామ శబ్దం మరువం
మిమ్మల్ని ప్రార్థిస్తే మాకు బలం
మీ సంకీర్తనలు మాకెంతో ఉల్లాసం
ఓ శ్రీ రాముని సేవకుడా
మీరు మాకు భక్తి,స్నేహం
యొక్క పాఠం నేర్పారు
గౌరవం,భక్తి ,ప్రేమతో
మీ పాదపద్మములకు వందనాలు
ఓ దేవుడా హనుమంతుడా...

## ఐకేపి సెంటర్ ను ప్రారంబించిన ఆదికారులు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం డి.నాగవరం గ్రామంలో సోమవారం నాడు ఐకేపి సెంటర్ ను ప్రారంబించడం జరిగినది.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్,సింగిల్విండో కార్యదర్శి, గ్రామ పంచాయతీ కార్యదర్శి మోహన్ మాజీ ఉపసర్పంచ్ వరకాంతం. రంగారెడ్డి,బొమ్మమైసయ్య,పినింటి.నర్సిరెడ్డి,దోనూరివెంకట్రాంరెడ్డి,పనుమటిశివారెడ్డి,వరకాంతంలింగారెడ్డి,బొమ్మనరసింహా,జంగంనర్సిరెడ్డి,వరకాంతంప్రమోద్ రెడ్డి,పీనింటిరాజశేఖర్ రెడ్డి, ముడుగుల్లనరసింహా,పెంబల్ల మంజుల తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో బ్యూటీ క్లినిక్ లపై అధికారుల దాడులు




ప్రజా గొంతుక హైదరాబాద్

హైదరాబాద్ లోని రాయదుర్గం ప్రాంతంలో దీప్తి పర్మినెంట్ మేకప్ అండ్ కాస్మోటిక్ క్లీనిక్, మాదాపూర్ లోని వీ - స్పార్క్ వెల్ నెస్ క్లీనిక్ లపై రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ వో ఆధ్వర్యంలో వైద్యుల బృందం దాడులు నిర్వహించింది. ఈ దాడులలో ప్రభుత్వ అనుమతి (లైసెన్స్ ) లేకుండా అర్హులైన డెర్మటాలజిస్ట్ లు లేకుండా స్కిన్ ట్రీట్ మెంట్ ఇస్తున్నట్లుగా గుర్తించారు.అలాగే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా డ్రగ్స్ లైసెన్స్ లేకుండా బ్యూటీ ప్రొడక్ట్స్ ను విక్రయిస్తున్నారని వైద్య బృందం గుర్తించింది. ఈ సందర్భంగా రంగారెడ్డి డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు దీప్తి పర్మినెంట్ మేకాప్ అండ్ కాస్మోటిక్ క్లీనిక్, మాదాపూర్ లోని వీ - స్పార్క్ వెల్ నెస్ క్లీనిక్ లకు నోటీసులు జారీ చేశారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా సరియైన డాక్టర్ లు లేకుండా కొనసాగే క్లీనిక్ లను ప్రజలు గుర్తించి వెళ్లకుండా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## నామినేషన్ కార్యక్రమం విజయవంతం చేద్దాం



జనగామ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్
ప్రజా గొంతుకప్రతినిధి/బచ్చన్నపేట మండలం.

బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ భువనగిరి కోట మీద ఎగిరేది బిజెపి జెండానే అని అన్నారు. అలాగే నేడు భువనగిరి బిజెపి అభ్యర్థి బుర నర్సయ్య గౌడ్ నామినేషన్ వేయడం జరుగుతుందని,ఈ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్. జయశంకర్ కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు,డాక్టర్ కె లక్ష్మణ్ రాజ్యసభ సభ్యులు, ఓబీసీ మోర్చా జాతియ అధ్యక్షులు పాల్గొంటారని అన్నారు. కాబట్టి బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రతి గ్రామం నుండి బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున నామినేషన్ ర్యాలీలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జలంధర్, బీజేవైఎం మండల అధ్యక్షులు బంగారు మహేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కనకయ్య, బిజెపి జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గద్దరాజు, మండల సీనియర్ నాయకులు సీతారాములు, భాస్కర్, పాల్గొన్నారు.

## సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలి ....



- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్
- రైతులకు అవసరమైన టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలి

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరపై సకాలంలో కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ పెద్దపల్లి, సుల్తానాబాద్ మార్కెట్ యార్డులలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, యాసంగి సీజన్ కు సంబంధించి నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు.నాణ్యత ప్రమాణాల ప్రకారం తేమ శాతం వచ్చిన తర్వాత ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.

అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు తరలించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

వర్షభావ పరిస్థితుల దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లలో నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం 14 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు...



ప్రజా గొంతుక పెద్దపెల్లి :

02-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు స్థానానికి సోమవారం 14 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు.

స్వతంత్ర అభ్యర్థులుగా దుర్గం సమ్మయ్య, అక్కపాక తిరుపతి (రెండవ సెట్) , ఆర్నకొండ రాజు, గడ్డం మారుతి, రాముల కార్తీక్ , జుమ్మిడి గోపాల్, అంబాల మహేందర్ , జనగామ నరేష్ , ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్ , జాడి ప్రేమ్ సాగర్ (రెండవ సెట్) , దాగం సుధా రాణి , ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా మంద రమేష్ తలా ఒక సెట్ దాఖలు చేసారని, అదేవిధంగా స్వతంత్ర అభ్యర్థులు గద్దల వినయ్ కుమార్, బొట్ల చంద్రయ్య లు తలా రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారని, ఇప్పటి వరకు నాలుగు రోజులు కలుపుకొని ఇరవై ఐదు మంది అభ్యర్థులు మొత్తంగా 31 సెట్ల నామినేషన్ లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## క్యామ మల్లేష్ కు మా మద్దతు

రాష్ట్ర టైలర్ల సంఘం అధ్యక్షుడు గాలి తిరుపతి.
ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం రాష్ట్ర టైలర్ల సంఘం అధ్యక్షుడు గాలి తిరుపతి మాట్లాడుతూ, భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్, ను కలిసి మద్దతు తెలిపారు, అనంతరం వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో బిఆర్ఎస్ బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు చేసిందని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రజలకు రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి వారి అభివృద్ధికి పాటుపడ్డాడని, అందుకోసమే



బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపు తున్నామని, బిఆర్ఎస్, ఎంపీ అభ్యర్థిక్యామ మల్లేష్ ను 50 వేల మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు.

## అలుపెరుగక శ్రమించిన విద్యుత్ సిబ్బంది



ప్రజా గొంతుక న్యూస్/ ఏప్రిల్ 22/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం)

మండలంలో కురిసిన అకాల వర్షం ఈదురు గాళ్లు ఉరుముల తో కూడిన భారీ వర్షం కారణంగా పట్టణంలో పేద ప్రజల ఇల్లు నేలమట్టమయ్యాయి భారీ వృక్షాలు నేలకొరిగాయి చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ స్తంభాలపై పడి విద్యుత్ లైన్ లన్నీ తెగిపడి సోమవారం సాయంత్రం నుంచి గ్రామాల్లో పట్టణాల్లో విద్యుత్ లేక ప్రజలు ముఖ్యంగా పేద ప్రజలు ఉడకపోతతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. పలు పంచాయతీల్లో విద్యుత్ అంతరాయం కలగడంతో విద్యుత్ శాఖ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన పనులు పనులు చేపట్టి విద్యుత్ను పునరుద్ధరించారు. కరెంటు పోయిన సమయం మొదలుకొని కరెంటు పునరుద్ధరించే వరకు జూనియర్ లైన్ మెన్స్ కిషన్, సాంబశివరావు అన్న పానీయాలు వదిలి గ్రామంలోని ప్రజలు పిల్లలు ఇబ్బంది పడకుండా సకాలంలో విద్యుత్ పునరుద్దించినందుకు అలుపెరుగక శ్రమించారు వీరి శ్రమను గుర్తించిన గ్రామాల్లోని ప్రజలు విద్యుత్ సిబ్బందిని అభినందిస్తున్నారు.

## వందరోజుల పనులపై భానుడి ప్రతాపం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి // చర్ల //

ఏప్రిల్ నెలలోనే ఎండలు మండిపోతున్న నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో కొన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు సాయంత్రం వేళ చేస్తున్నారు.గత ఇరవై రోజులుగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఉపాధి హామీ పనులకు ఉదయమే వెళ్లినప్పటికీ తిరిగి వచ్చేటప్పటికి ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుండడంతో అధికారులకు తెలియపరచి పని వేళలు సాయంత్రానికి మార్చినట్లుగా ఉపాధి కూలీలు తెలిపారు. పని ఉదయం చేసినా సాయంత్రం చేసినా పని ప్రదేశాల వద్ద కూలీలకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని తెలిపారు.

## బహధూర్ పల్లి లో విజయ గణపతి విగ్రహ ప్రతిష్టాపన

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లిలోని వినాయక నగర్ లో నూతనంగా నిర్మించిన విజయగణపతి దేవస్థానంలో విజయ గణపతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీ ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి , కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.



వివేకానంద ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ ఆలయ ధర్మకర్త సగ్గిడి సత్యనారాయణ, కౌన్సిలర్ శంబిపూర్ కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సంజీవరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మల్లేష్, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవీందర్ యాదవ్, కాలనీవాసులు రవి నాయక్, షేక్ సద్దాం, సతీష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## కోలన్ హన్మంత రెడ్డి ఆధ్వర్యంలో పట్నం సునీత మహేందర్ రెడ్డి నామినేషన్ కు తరలిన నాయకులు



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో సోమవారం పట్నం సునీత మహేందర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఎన్ ఎమ్ సీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బాచుపల్లి లో ఉన్నటువంటి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి భారీ ఎత్తున ర్యాలీగా బయలుదేరి వెల్లిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.

## సోమవారం 14 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు...



ప్రజా గొంతుక పెద్దపెల్లి :

02-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు స్థానానికి సోమవారం 14 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులుగా దుర్గం సమ్మయ్య, అక్కపాక తిరుపతి (రెండవ సెట్) , ఆర్నకొండ రాజు, గడ్డం మారుతి, రాముల కార్తీక్ , జుమ్మిడి గోపాల్, అంబాల మహేందర్ , జనగామ నరేష్ , ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్ , జాడి ప్రేమ్ సాగర్ (రెండవ సెట్) , దాగం సుధా రాణి , ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా మంద రమేష్ తలా ఒక సెట్ దాఖలు చేసారని, అదేవిధంగా స్వతంత్ర అభ్యర్థులు గద్దల వినయ్ కుమార్, బొట్ల చంద్రయ్య లు తలా రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారని, ఇప్పటి వరకు నాలుగు రోజులు కలుపుకొని ఇరవై ఐదు మంది అభ్యర్థులు మొత్తంగా 31 సెట్ల నామినేషన్ లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము జిల్లా వర్కింగ్ సెక్రటరీగా...







- అంబాల .కుమార స్వామి(కుమార్)

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

పెద్దపల్లి జిల్లాలో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశంలో లోక సభ ఎన్నికలో అనుసరించాల్సిన విధానాలను , అంబేద్కర్ ప్రవేశ పెట్టిన రాజ్యాంగ చట్టానికి లోబడి అనుసరించాలని దిశ నిర్దేశం చేయడం జరిగింది అలాగే ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా వర్కింగ్ సెక్రటరీగా ఓదెల మండలం కనగర్తి గ్రామా వాసి అంబాల .కుమార స్వామి(కుమార్) నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము జాతీయ ఉపాధ్యక్ష్యులు మామిడిపల్లి. బాపయ్య పెద్దపల్లి అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము జిల్లా అడ్వైసర్ కోటగిరి పాపయ్య నియామక పత్రం అదించారు ఇందులో కార్యవర్గ సభ్యులైన సదయ్య, రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు తథ్యం..

- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి :

సోమవారం ఎలిగేడు మరియు జూలపల్లి మండలాలల్లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెద్దపల్లి పార్లమెంట్ ప్రచార సభలు కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం అందరూ కలిసి కట్టుగా అహర్నిశలు పనిచేయాలని నాయకులకు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

అనంతరం అభ్యర్థి వంశీ ని ఎలిగేడు, జూలపల్లి మండలలా నాయకులకు, కార్యకర్తలకు పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పరిచయం చేయడం జరిగింది అలాగే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వంశీకృష్ణ ని భారీ మెజారిటీతో ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు.

ఈ సందర్బంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ,,పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. ఆనాడు నేను గడప గడపకు కాంగ్రెస్ పార్టీ పల్లె పల్లెకు విజ్జన్న అనే నినాదంతో ప్రతి గ్రామానికి ప్రతి గడపకు వెళ్ళినప్పుడు ప్రజల కష్టాలు చుసిన వాన్ని అని ప్రజల దగ్గరికి వెళ్ళినప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే 6 గ్యారంటీలను అమలు చేస్తాం అని చెప్పడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల కష్టంతో ఈరోజు నేను ఎమ్మెల్యేగా మరియు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది అలాగే నా జీవితం ఉన్నదే ప్రజలకు సేవా చేయడానికి మాత్రమే ఎల్లప్పుడూ ప్రజల కోసమే ఉంటానని అన్నారు.

పార్లమెంట్ ఎన్నికల సందర్బంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 5 న్యాయ గ్యారంటీలను ప్రజలకు వివరించడం జరిగింది అని తెలుపుతూ ఆనాడు బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులు పండించిన పంటకు అధిక మొత్తంలో తలు తరుగు పేరుతో వడ్లు కటింగ్ చేసి రైతులను మోసం చేసిన ఘనత బి ఆర్ ఎస్ ప్రభుత్వనిది అని అన్నారు...

ఈ బి ఆర్ ఎస్ పార్లమెంట్ అభ్యర్థి అయిన కొప్పుల ఈశ్వర్ ఆనాడు బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేగా రాష్ట్ర మంత్రిగా ఉన్నప్పుడు వడ్లు కటింగ్ అయినప్పుడు ఎక్కడ ఉన్నారో చెప్పాలని అన్నారు.

ప్రజల కష్టాలు పట్టించుకోని కొప్పుల ఈశ్వర్ ఇప్పుడు ఓట్లు ఎలా అడుగుతున్నావు అలాగే దొంగ దీక్షలు చేస్తూ ప్రజలను మోసం ఇంకా ఎన్ని రోజులు చేస్తారని ఎద్దేవా





చేసారు..రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రైతులకు వడ్ల కొనుగోలు విషయంలో రైతులకు ఇబ్బందులు లేకుండా ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు వడ్ల కటింగ్ లేకుండా చేయడం జరిగింది అని అంటూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నాం.పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన గడ్డం వంశీకృష్ణ గెలుపు ఖాయం అయింది అని కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరబోతుంది. పెద్దపల్లి పార్లమెంట్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అభివృద్ధి చేసుకుందాం అని కోరడం జరిగింది.

ఈ సందర్బంగా ఎమ్మెల్యే విజయరమణ రావు ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో జూలపల్లి మండలానికి చెందిన వివిధ గ్రామాల నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది అన్నారు.

# సీఎం సభను విజయవంతం చేయండి

ప్రజా గొంతుక న్యూస్/కొల్లాపూర్ ఇంఛార్జి/ఏప్రిల్ 22:-

చిన్నంబావి మండల కేంద్రం లోని కాంగ్రెస్ కార్యాలయం లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్,అధ్యక్షతన పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ తాలూకా సీనియర్ నాయకుడు మందడి చిదంబర్ రెడ్డి,మాట్లాడుతూ మంగళ వారం నాడు జరిగే నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి, నామినేషన్ కార్యక్రమానికి మండలం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,భారీ గా తరలి వెళ్లి నామినేషన్ అనంతరం జరిగే సిఎం రేవంత్ రెడ్డి,పాల్గొనే సభ ను విజయవంతం చేయాలని, మే 13 వ తేదీన జరిగే ఎన్నికలలో జూపల్లి కృష్ణారావు,సారథ్యం కాంగ్రెస్ అభ్యర్థికి భారీ మెజార్టీ వొచ్చే దిశగా ప్రతి కార్యకర్త సమిష్టిగా పని చేయాలని ఆయన అన్నారు.అనంతరం మండల యువ నాయకులు కొత్త కళ్యాణ్ రావు,మాట్లాడుతూ వొచ్చే ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి మండలం నుండి భారీ మెజార్టీ నీ ఇవ్వాలని,అభ్యర్థి గెలుపు కు ప్రతి కార్యకర్త సైనికుడిలా గా పని చేయాలని,గత అసెంబ్లీ ఎన్నికల లో వొచ్చిన మెజార్టీ కంటే ఎక్కువ మెజార్టీ వొచ్చే దిశ గా గ్రామాల్లోని ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ విద్యాసాగర్ రావు,కాంగ్రెస్ నాయకులు కొత్త కళ్యాణ్ రావు,రామస్వామి యాదవ్,ఈదన్న యాదవ్,సుధాకర్



నాయుడు,యువ నాయకులు గంగరి శ్రీను,జగదీష్,నరేష్,కాంగ్రెస్ కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న గుగ్గిళ్ళ దివ్యమూర్తి

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం



పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో గుగ్గిళ్ళ దివ్యమూర్తి సోమవారం నాడు సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ చేతుల మీదుగా అపరజ్ఞాని అవార్డు అందుకున్నారు. తనకు ఉన్నటువంటి పరిజ్ఞానాన్ని దృష్టిలో పెట్టుకొని దివ్యమూర్తికి ఈ అవార్డు ఇవ్వడం జరిగింది. దివ్యమూర్తిని శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ అవార్డు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ వారు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు సురభి శ్రీధర్, గుండేటి నారాయణ, గుండేటి కృష్ణ, మునుకుంట్ల రామన్న, మ్యాజిక్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు కాదు చిచ్చర పిడుగులు..

అమ్మాయిల భద్రత మనందరి బాధ్యత.

అమ్మాయిలు దృడంగా ఉండటానికి కుంగ్ ఫు అవసరం.

మార్షల్ ఆర్ట్స్ లో ఆరితేరుతున్న చిన్నారులు.

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి



షాద్ నగర్:ప్రస్తుత పరిస్థితులలో అమ్మాయిల భద్రత గురించి ఆలోచిస్తే చాలామంది అమ్మాయిలు తల్లిదండ్రులలో ఒకరకమైన భయందోళనకు గురైతున్నారు. కానీ అమ్మాయిల భద్రత కోసం సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పకనే చెప్పవచ్చు...అమ్మాయిలు భయం లేకుండా భద్రంగా ఉండటమే కాదు దృడంగా ఉండాలంటే ఈరోజుల్లో కచ్చితంగా కుంగ్ ఫు కరాటే,మార్షల్ ఆర్ట్స్ అనేవి నేర్పించాల్సిన అత్యవసరం ఉంది.చిన్నప్పటి నుండి అమ్మాయిలకు కుంగ్ ఫు లాంటి వాటిలో నైపుణ్యం ఇప్పిస్తే భయం లేకుండా భద్రంగా ఉంటారని మార్షల్ ఆర్ట్స్ కోచ్ లు బాల్ రాజ్, అహ్మద్ ఖాన్ లు చెబుతున్నారు.మరి ప్రతి ఒక్కరు సెలవులలో ప్రావీణ్యం అయ్యేలా చేయాలని కోరుతున్మారు.

## మతసామరస్యానికిప్రతీక మహబూబ్,సుభానిఉర్సు ఉత్సవం...

నిర్వాహకులు ఎండి శాలిభాష.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్




గద్వాల జిల్లా.ప్రతిసంవత్సరంజరుపుకునే విధంగాఈసంవత్సరం కూడా గ్రామంలోనీ అన్ని వర్గాల వారి నుండి చందాలు వసూలు చేసి, మహబూబ్, సుభానిఉర్సుఉత్సవాన్ని అంగరంగవైభవంగానిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఎండి శాలి భాష గ్రామ ప్రజలకు తెలియజేశారు. వివరాలలో కివెళితే,జోగులాంబ గద్వాల జిల్లా అలంపురంనియోజకవర్గం ఇటిక్యాల మండలం లోనిచాగాపురం గ్రామంలోకులమతాలకుఅతీతంగా,అన్నదమ్ముల వలెస్నేహపూర్వకవాతావరణంలోశాంతియుతంగాప్రతిసంవత్సరంమాదిరిగాఈసంవత్సరంక ూడా ఏప్రిల్24.2024బుధవారంన గంధం, మరియు ఏప్రిల్ గురువారంన మహబూబ్,సుభానిఉర్సుఉత్సవాన్నిమతసామరస్యానికిప్రతీకగానిర్వహిస్తున్నట్టునిర్వాహకులు ఎండీ శాలి భాష గ్రామప్రజలకుతెలియజేశారు.గ్రామప్రజలంతాకలిసికట్టుగా సోదర భావంతో మహబూబ్,సుభానిఉర్సుఉత్సవాన్నివిజయవంతంచేయాలనినిర్వాహకుడు ఎండి శాలిభాష గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# తెలంగాణలో బిజెపి 12 పార్లమెంట్ స్థానాలను గెలవబోతుంది





**నరేంద్ర మోడీ నేతృత్వంలో 400 స్థానాలకు పైగా బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుంది**

**తెలంగాణా రాష్ట్ర ఎన్నికల ఇంచార్జిఅభయ్ పాటిల్**

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా స్థానిక షాద్ నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన జడ్చర్ల మరియు షాద్ నగర్ నియోజకవర్గాల ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిధిగా కర్ణాటక ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఇంచార్జి అభయ్ కుమార్ పాటిల్ హాజరయ్యారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, రాజు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, పి శ్రీనివాస్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, బాలత్రిపుర సుందరి, దేపల్లి అశోక్ గౌడ్, విష్ణు వర్ధన్ రెడ్డి, నర్సింహా గౌడ్, భూపాల చారి, వెంకటేష్ గుప్త తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అభయ్ కుమార్ పాటిల్ మాట్లాడుతూ... గత పది సంవత్సరాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం, తెలంగాణ పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నారు.మోడీ హయాంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని, చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్, అయోధ్యలో రామ మందిరం, 370 ఆర్టికల్ రద్దు, త్రిపుల్ తలాక్ ఇలా ఎన్నో మార్పులు తీసుకోచ్చారని అన్నారు.అందరం కలిసికట్టుగా వాటన్నింటినీ ప్రజల్లోకి, మేధావుల దగ్గరకు తీసుకెళ్లాలని, ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని అన్నారు.తెలంగాణా ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.రాబోయే ఎన్నికలు జాతీయ ఎన్నికలు కాబట్టి ప్రజలు బిజెపి వైపే ఉన్నారని, దక్షిణ భారతదేశం నుండి కూడ అత్యధిక ఎంపీ లను గెలుస్తామని అన్నారు.తెలంగాణలో 12 ఎంపీ స్థానాలు గెలవబోతున్నామని, మరోసారి నరేంద్ర మోడీ గారు 400 స్థానాలతో ప్రధానమంత్రి కావడం కఖాయమని, అందులో మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు.దేశ అభివృద్ధి తెలంగాణ బిజెపితోనే సాధ్యమని అన్నారు.ఈ సమావేశంలో రెండు నియోజకవర్గాల మండల అధ్యక్షులు ఆపై స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా గొంతుక కవి శీర్షిక



ఏమిచ్చి తీర్చేవు నేల తల్లి రుణం..!?
కన్నతల్లి కూడా
నిన్ను నవమాసాలే మోస్తుంది..
ఆ తల్లి తొమ్మిది నెలల తర్వాత
పురిటి నొప్పులు
పడి నిన్ను కనేసి పడేసేది
ఈ నేలతల్లిపైనే..
అప్పటి నుంచి
నీకు అన్నీ సమకూరుస్తూ..
నిన్ను సహిస్తూ..
నిన్ను భరిస్తూ జీవితాంతం
నిన్ను మోసేది
ఆ భూమితల్లే...!
అంతేనా..నీ చివరి ప్రయాణం
వరకు నీ వెంట ఉండడమే గాక
నిన్ను తనలో
కలిపేసుకునేది కూడా
ఆ భూమాతే..!
మరి అలాంటి తల్లికి
నీ రుణం తీర్చుకునేదెలా..!
తనలోని పచ్చదనాన్ని
కాపాడుతూ..!
ఓ మొక్క నాటు..!
అక్కడితో పనైపోయిందనుకోక
రోజూ దానికి
నీళ్ళు పోసి పెంచు..!
ప్రకృతి పొగబారకుండా
నీ వంతు కృషి చెయ్యి..!
తల్లి రుణం తల కొరివితో
తీరుతుందేమో..!
నేల తల్లి రుణం తీరాలంటే
పర్యావరణ పరిరక్షణకు
చేతనైందల్లా చెయ్యవోయ్..!
ప్రకృతిలోని పచ్చదనం..
నీ ఇంట చల్లదనం..!

ఘంటసాల పెంటయ్య తెలుగు
పండితులు, కుల్కచర్ల మండలం,
వికారాబాద్ జిల్లా.
చరవాణి : 9704869335.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో బారీ చేరికలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

ఆదికార కాంగ్రెస్ పార్టీలోకి వివిద పార్టీల నుండి భారీగా వలసలు పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. తెలంగాన రాష్ట్ర సర్పంచుల ఫోరం పెద్దలు ఇంతకు ముందే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ కలిసి మాజి సర్పంచుల సమస్యలు మొరపెట్టుకోవడం జరిగినది.దానికి ఆయన సానుకూలంగా స్పందించారని తెలిసింది.రాష్ట్రంలో ఉన్న మాజీ సర్పంచులు వారివారి నీయోజకవర్గలలో స్థానిక ఆదికార పార్టీ ఎమ్మెల్యేల సమక్షములో చేరుతారాని తెలుస్తుంది.వీరేకాక వివిద పార్టీల నాయకులు కూడ అదికార పార్టీలో చేరే ఆలోచన చేస్తున్నట్లుసమాచారం.మునుగొడుకు సంబందించి మునుగొడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో భారీ చేరికలకు సన్నహాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.మునుగొడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి త్వరలోనే మంత్రి పదవి వచ్చే అవకాశలు ఉన్నాయి.మునుగొడు ప్రజలు కూడ రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి వస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఎంతోఆశతోఎదురుచుస్తున్నారు.ఇప్పటి వరకు మునుగొడు నుంచి గెలిచిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవి వచ్చిన సందర్భాలు చాల తక్కువ అనేక విదాలుగా చుస్తే మునుగొడు అభివృద్ధిలో ఎంతో వెనకబడి ఉన్నామని ప్రజలుఅనుకొంటున్నారు.ఏది ఏమైన త్వరలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమక్షంలో భారీ చేరికలు ఉంటాయని తెలుస్తుంది.



## మావోయిస్టు సోదరులు పోరాటం చేయాల్సింది అడవిలో కాదు....?




**- పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్.,**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో రామగుండం పోలీస్ కమిషనర్ సిఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐ పీస్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఇతర అధికారులతో కలిసి ప్రజలు.. మావోయిస్టులకు సహకరించొద్దంటూ మావోయిస్టుల (మావోయిస్ట్స్ ) వివరాలతో పోస్టర్లు కరపత్రాలను విడుదల చేశారు.పోస్టర్లో ఉన్నవారి గురించి తెలిస్తే.. పోలీసుల (తెలంగాణ పోలీస్ )కు సమాచారం ఇవ్వాలని సూచించారు.లేకపోతే.ఫోన్ నెంబర్లు : సి.పి. రామగుండం- 08728 271333, డి.సి.పి. పెద్దపల్లి- 8712656502, డి.సి.పి. మంచిర్యాల- 8712656503, నిబంధన 8712656596,నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. మావోయిస్టుల గురించి సమాచారం తెలియజేసిన వారికి.. పోస్టర్లలో ఉన్న విధంగా నగదు బహుమతి అందిస్తామని పోలీసులు స్పష్టం చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని భరోసా ఇచ్చారు. అదేవిదంగా అజ్ఞాతంలో ఉన్నటువంటి మావోయిస్టు సోదరులు పోరాటం చేయాల్సింది అడవిలో కాదు అందరి మధ్య ప్రజా జీవనంలోకి వచ్చి ప్రజా సమస్యల పై చట్ట బద్దంగా పోరాడాలని ప్రజలచే ఎన్నుకోబడి చట్టసభల్లోకి ఎన్నికై పోలీసుల వందనం పొందాలి అని సీపీ అన్నారు.

# బీజేపీ అభ్యర్థి పై వీడిన సస్పెన్స్...

**అభ్యర్థి గా గోమాస శ్రీనివాస్ కొనసాగింపు...**

**24 న అట్టహాసంగా నామినేషన్..**

**ప్రజా గొంతుక న్యూస్ /మంచిర్యాల నియోజకవర్గం :**

బీజేపీ అభ్యర్థిగా ఎవరుంటారనే దానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే ఆ పార్టీ అభ్యర్థిగా గోమాస శ్రీనివాస్ ను ప్రకటించారు. ఆయన కొన్ని రోజులుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అయితే ముఖ్య నేతలు అందరూ గోమాస అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించడంతోపాటు తాజా సర్వేల్లో చాలా వెనుకబడిపోవడంతో అభ్యర్థి మార్పుకు బీజేపీ అధిష్టానం సిద్ధమైందనీ పెద్దపల్లి సెగ్మెంట్ ఎంపీ అభ్యర్థి మార్పు ఖాయమని సోషల్ మీడియా , మీడియాలో సైతం వార్తలు జోరందుకున్నాయి...

ప్రస్తుత సిట్టింగ్ ఎంపీ వెంకటేష్ నేత బీఆర్ ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరగా ఆయనకు ఆ పార్టీ ఎంపీ టికెట్ కేటాయించ లేదు. దీంతో పార్టీలో సరైన గుర్తింపు లేకపోవడంతో ఆయనను బీజేపీలో చేర్చుకుని అభ్యర్థిగా నిలబెట్టెందుకు ఆ పార్టీ అధిష్టానం చర్యలు ప్రారంభించిందనీ చర్చలు జోరందుకున్నాయి.

ఈ నేపథ్యంలో నియోజక వర్గాల్లో బీజేపీ అభ్యర్థి మార్పు పై పార్టీ శ్రేణుల్లో అయోమయం నెలకొంది.. ఇందుకు సంబంధించి ఢిల్లీ పెద్దలు కూడా నివేదిక ల ఆధారంగా మార్పు ఆలోచన చేసినప్పటికీ చివరికి గోమాసనే కొనసాగించాలని అధిష్టానం నిర్ణయించినట్టు సమాచారం..ఈ క్రమంలో 24 వ తేదిన గోమాస శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేయనున్నారు .

## ఈ.వీ.ఎం.ల భద్రత దిశగా స్ట్రాంగ్ రూమ్ ల వద్ద గట్టి బందోబస్తు......



**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బతావత్ సంతోష్**

ప్రజా గొంతుక న్యూస్ /మంచిర్యాల్ నియోజకవర్గం :

లోకసభ ఎన్నికలు-2024లో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలోని జిల్లాలో మే 13న జరగనున్న పోలింగ్ కార్యక్రమం కొరకు స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరిచిన ఈ.వీ.ఎం.ల రక్షణ దిశగా బందోబస్తు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారము జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ భద్రతా ఏర్పాట్లను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్, జిల్లా అదనపు కలెక్టర్ బి. రాహుల్, డి.సి.పి. అశోక్ కుమార్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి. రాములు, ప్రత్యేక ఉప పాలనాధికారి డి. చంద్రకళ, ఏ.సి.పి ప్రకాష్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ మే 13వ తేదీన జరగనున్న పోలింగ్ లో వినియోగించనున్న బ్యాలెట్ యూనిట్లు,కంట్రోల్ యూనిట్లు, వి.వి ప్యాట్ల భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద నిరంతర పర్యవేక్షణ ఉండాలని, సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎల్లప్పుడూ పరిశీలించాలని తెలిపారు.ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఈ.వి.ఎం.,వి.వి ప్యాట్ల భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ తనిఖీ చేసిన

# రామగుండం పోలీస్ కమీషనర్, మంచిర్యాల కలెక్టర్

**-చెక్ పోస్ట్ వద్ద 24/7 పగడ్బందీగా తనిఖీలు నిర్వహించాలి**

**-పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్. మంచిర్యాల జిల్లా కలెక్టర్ దారావత్ సంతోష్**

ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల సోమవారం. రామగుండం సిపి శ్రీనివాస్ రావులు శ్రీనివాసులు మంచిర్యాల జిల్లా కలెక్టర్ సంతోష్ ఆధ్వర్యంలో.పార్లమెంట్ ఎన్నికల దృష్టిలో పెట్టుకొని కోటపల్లి మండలం రాపాన్ పల్లి అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ లవద్ద విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు 24/7 పగడ్బందీగా అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలి అని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) మంచిర్యాల కలెక్టర్ సంతోష్ దారవాత్ తో కలిసి కిష్టంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోని స్ట్రాంగ్ రూమ్, అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి అక్కడ విధుల్లో ఉన్న పోలీసులతో కలిసి వాహనాలను తనిఖీ నిర్వహించారు. చెక్ పోస్ట్ వద్ద వచ్చిపోయే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, బస్సులను, ద్విచక్ర వాహనాలను సైతం తనిఖీ నిర్వహించాలని సూచించారు. వాహనాల తనిఖీలు నిర్వర్తించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాత్రి సమయంలో రేడియం జాకెట్స్ ఉపయోగించాలని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి అక్రమంగా డబ్బు, మద్యం, బంగారం విలువైన వస్తువులు తరలిస్తుంటే పట్టుకోవాలని సూచించారు. 50వేల రూపాయల కంటే ఎక్కువ అమౌంట్ తీసుకెళ్తుంటే తగిన ధ్రువపత్రాలు లేకపోతే అమౌంట్ సీజ్ చేసి గ్రీవెన్స్ కమిటీకి అప్పగించాలని సూచించారు. 10 లక్షల కంటే ఎక్కువ అమౌంట్ సీజ్ చేస్తే ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ కు సబ్మిట్ చేయాలని సీపీ తెలిపారు.

చెక్ పోస్ట్ దగ్గర విధుల్లో ఉండే పోలీసులకు కావలిసిన అవసరాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం వాహన తనిఖీల సమయంలో వివరాలు నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు, వాహనాల తనిఖీల సమయంలో సిబ్బంది





అప్రమత్తంగా వ్యవహారించండంతో పాటు, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో

మంచిర్యాల డీసీపీ అశోక్ కుమార్ ఐపిఎస్., మంచిర్యాల ఏసీపి ప్రకాష్ ,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, శ్రీరాంపూర్ సీఐ మోహన్, చెన్నూర్ టౌన్ ఇన్స్పెక్టర్ రవీందర్, కోటపల్లి ఎస్ఐ రాజేందర్, భీమారం ఎస్ఐ రాములు, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫేక్ ఫింగర్ ప్రింట్స్ ద్వారా అవకతవకలకు పాల్పడిన...

# అల్టిమేట్ ఎనర్జీ రిసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్వాహకులు అరెస్ట్...

**పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపీఎస్., (ఐజి)**

ప్రజా గొంతుక పెద్దపెల్లి : రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపీఎస్., (ఐజి) రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి నిందితుల అరెస్టు వివరాలు వెల్లడించడం జరిగింది.

నిందితుల వివరాలు :

మల్లికార్జున్, ని: హైదరాబాద్

సలీం జాఫర్, ని: నర్సంపేట

వెంకటేష్, ని: నర్సంపేట

దేవేందర్, ని: మంచిర్యాల

రికవరీ చేయబడిన వస్తువులు:

ఫేక్ ఫింగర్ ప్రింట్స్. ఫేక్ ఫింగర్ ప్రింట్ తయారీకి సంబంధించిన మెటీరియల్. అభ్యర్థుల అటెండన్స్ రిజిస్టర్ మరియు డాక్యుమెంట్. ల్యాప్ టాప్, బయోమెట్రిక్ మిషన్.

**వివరాల్లోకి వెళితే....**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధానమంత్రి కౌశల్య కేంద్ర (పి ఎం కేకే ) అనే పథకం ద్వారా దేశంలోని నిరుద్యోగ యువత ఉపాధి కొరకు స్కిల్ డెవలప్మెంట్ కోసం ఉచితంగా పలు కోర్స్ లను అందిస్తుంది. ఇట్టి స్కీం ను ప్రభుత్వం భోపాల్ కేంద్రంగా నిర్వహించబడుతున్న అల్టిమేట్ ఎనర్జీ రిసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ ద్వారా దేశంలోని నిరుద్యోగ యువకులలో స్కిల్స్ డెవలప్మెంట్ ను పెంపొందించడం కొరకు ఇట్టి సంస్థ కు భాధ్యతలు అప్పగించినది. ఈ యొక్క సంస్థకు సంబందించి మన తెలంగాణ రాష్ట్రం లో హైదరాబాద్ నందు ఆఫీస్ ఏర్పాటు చేయడం జరిగింది. భోపాల్ లో హెడ్ ఆఫీస్ ఆర్గనైజర్ గా సాహిల్ వలి మరియు తెలంగాణ హెడ్ ఆఫీస్ అయిన హైదరాబాద్ లోని మధురానగర్ నగర్ నందు వున్న ఆఫీస్ ఇంచార్జ్ గా అవునూరి శ్రీనివాస్ భాధ్యతలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ ఆఫీస్ పరిధిలో మన రాష్ట్రంలో మంచిర్యాల తోపాటు హుజుర్ నగర్ మరియు జనగామ లో ఈ యొక్క సంస్థ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లు వున్నాయి. మంచిర్యాల సెంటర్ ఆర్గనైజర్ గా నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన మల్లికార్జున్ అనే వ్యక్తి పనిచేస్తున్నాడు. గత 2020 నుంచి ఏడాదికి 320 మందికి చొప్పున ప్రతి సెంటర్ లో నిరుద్యోగ యువకులకు స్కిల్ డెవలప్మెంట్ కోర్స్ లలో ట్రెనింగ్ ఇవ్వడం జరుగుచున్నది. యువకులకు ఇట్టి కోర్సులలో ట్రెనింగ్ కల్పించినందుకు గాను కేంద్ర ప్రభుత్వం గతంలో ఒక్కొక్క యువకునికి పదమూడు వేలు చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగినది. కానీ ఈ సవంత్సర%శీ%




నుండి 720 మందికి పెంచినది మరియు ఒక్కొక్క యువకుని ట్రెనింగ్ కొరకు మూడువేల రూపాయలు చొప్పున కేటాయించడం జరిగినది. ఇట్టి కోర్స్ లకు హాజరు అయ్యే అభ్యర్థుల అటెండెన్స్ ఆధారంగా మాత్రమే నిధులు కేటాయించబడుతాయి. మంచిర్యాల లోని సెంటర్ లో ఈ సంవత్సరం 300 అభ్యర్థులు తమ పేర్లను నమోదుచేసుకోవడం జరిగింది. అందులో కూడా ప్రతి రోజు సగటున 50 మంది యువకులే హాజరు అవుచున్నారు. అందువలన సంస్థ కు హాజరు శాతం ప్రకారం తక్కువ నిధులు కేటాయించబడుతున్నాయి. దానివలన సంస్థ కు రాబడి తక్కువ కావడం వలన హెడ్ ఆఫీస్ నిర్వాహకుడు సాహిల్ వలి మరియు హైదరాబాద్ ఆఫీస్ ఇంచార్జ్ అవునూరి శ్రీనివాస్ యొక్క సూచన మేరకు మంచిర్యాల సెంటర్ ఇంచార్జ్ మల్లికార్జున్ తనకు పరిచయస్తుడైనా నర్సంపేట కు చెందిన విజయ్ అనే వ్యక్తి యొక్క సూచన మేరకు నర్సంపేట కు చెందిన సలీం జాఫర్ మరియు వెంకటేశ్వర్లు యొక్క సహాయంతో 250 మంది అభ్యర్థుల ఫేక్ ఫింగర్ ప్రింట్ లను తయారు చేసి గైర్హాజరు అయిన అభ్యర్థుల యొక్క అటెండెన్స్ ను కూడా అట్టి ఫేక్ ఫింగర్ ప్రింట్స్ ద్వారా బయోమెట్రిక్ మిషన్ లో నమోదు చేసి అందరు అభ్యర్థులు హాజరు అయినట్లు రిపోర్ట్స్ ను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించి నిధులను కాజేయుచున్నారు. ఇట్టి స్కామ్ గురించి రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ కి సమాచారం రావడంతో వెంటనే టాస్క్ ఫోర్స్ వారిని రంగంలోకి దింపి మంచిర్యాల లో నిర్వహింపబడుతున్న సెంటర్ నందు సెర్చ్ చేసి అక్కడ ఆఫీస్ ఇంచార్జ్ గా వున్న దేవేందర్ ను విచారించగా ఈ యొక్క స్కామ్ గురించి




తెలియడంతో సీపీ మంచిర్యాల పోలీస్ లను ఇట్టి స్కామ్ గురించి విచారణ చేయవలసిందిగా డీసీపీ ని, ఆదేశించడంతో మంచిర్యాల పోలీస్ లు దేవేందర్ ను పట్టుకొని అతని ఆఫీస్ లో వున్న ఫేక్ ఫింగర్ ప్రింట్స్ ను మరియు ఆఫీస్ రికార్డ్స్ ను జప్తు చేసి ఇట్టి స్కామ్ నకు సంబందించి కేసు నమోదు చేసి గౌరవ సీపీ మరియు డీసీపీ ఆదేశానుసరం విచారణ చేపట్టిన మంచిర్యాల పోలీస్ లు హైదరాబాద్ కు చెందిన మల్లికార్జున్ ను, నర్సంపేట కు చెందిన సలీం జాఫర్ ను మరియు వెంకటేష్ ను అదుపులోకి తీసుకొని వారివద్దనుండి ఫేక్ ఫింగర్ ప్రింట్ తయారు చేయుటకు ఉపయోగించే సామాగ్రి ని రికవరీ చేయడం జరిగింది. ఇట్టి స్కామ్ లో ముఖ్య సూత్రదారులైన భోపాల్ కు చెందిన సాహిల్ మరియు హైదరాబాద్ కు చెందిన అవునూరి శ్రీనివాస్ తదుపరి విచారణ అనంతరం అరెస్ట్ చేయవలసి వున్నది. ప్రకటనలో తెలిపారు.

# యూఎన్? మండలిలో భారత్‌కు మద్దతుపై దొంగాట!




%ఐక్యరాజ్య సమితిలో సంస్కరణలు జరగాలని అమెరికా నుంచి అతి చిన్న దేశం వరకూ అన్ని దేశాలు కోరుతున్నాయి. అయినా ఎందుకు జరగడం లేదు? కేవలం చైనా అడ్డుపడుతుండటం వల్ల భారత్‌కి ఆ సభ్యత్వం లభించడం లేదు. ఈ విషయమై మన దేశం ఎన్నో సార్లు అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావించినప్పటికీ ఫలితం కనిపించడం లేదు. తాజాగా, టెస్లా కంపెనీ సీఈఓ ఎలాన్ మస్క్ ఈ ప్రతిపాదన చేశారు. దీనిపై అమెరికా విదేశాంగ వ్యవహారాల ప్రతినిధి వేదాంత్ పటేల్ స్పందిస్తూ సమితిలో సంస్కరణలు జరగాలని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ గత జనవరిలోనే సూచించారని అన్నారు. రష్యాకూడా పలు సందర్భాల్లో భారత్‌కు భద్రతా మండలిలో స్థానం కల్పించాల్సిందేనని స్పష్టం చేసింది. అయినా, దౌత్య పరంగా చైనాతో గల సంబంధాలను దృష్టిలో ఉంచుకుని రష్యా మన దేశం తరఫున పోరాడలేక పోతోందనే అనుకోవాలి.

%ప్రపంచంలో అతి పెద్ద ప్రజా స్వామిక దేశమైన భారత్‌కి భద్రతా మండలి సభ్యత్వాన్ని పొందే హక్కు ఉందని అన్నారు. అత్యధిక జనాభా కలిగిన భారత్‌కి మండలిలో సభ్యత్వం లేకపోవడాన్ని మస్క్ తప్పు పట్టారు. ఆయనే కాదు. పలు దేశాల అధినేతలు కూడా భారత్‌కి సభ్యత్వం విషయంలో తమ అభి ప్రాయాలను ఇప్పటికే నిష్కర్షగా వెల్లడించారు. చైనాకి భద్రతా మండలిలో సభ్యత్వం ఉంది. భారత్ విషయంలో మోకాలడ్డుతోంది.ఇందుకు కారణం ఏమిటో అందరికీ తెలిసిందే. చైనా ఆసియాలో అగ్రరాజ్యంగా ఎదిగేందుకు చేయని ప్రయత్నమంటూ లేదు, ప్రపంచంలోనే అగ్రరాజ్యస్థానాన్ని కైవసం చేసుకునేందుకు, అమెరికాను పక్కకు నెట్టేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఆసియాలో భారత్ తనకు పోటీదారుగా ఉందని చైనా భావిస్తోంది. ఆసియాలోని చిన్న దేశాలను బులిపించి, తన వైపు తిప్పుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. చైనా అందిస్తున్న సాయానికి ఆ చిన్న దేశాలు భారీ మూల్యాన్ని చెల్లించాల్సి వస్తోంది. చైనా నుంచి సాయం పొందిన చిన్న దేశాలు తమ భౌగోళిక ,ప్రాదేశిక హక్కులను వదు లు కోవడమో, చైనా ఒత్తిళ్ళకు లొంగడమో చేయాల్సి వస్తోంది. ఆయా దేశాలు స్వశక్తిపై ఆధారపడేందుకు వీలుగా భారత్ సాయం చేస్తోంది. ఈ విషయమై చైనాకు భారత్ పట్ల గుర్రుగా ఉంది. భద్రతామండలిలో భారత్‌కి స్థానం లభిస్తే తన అక్రమాలను అడ్డుకుంటుందనే భీతి చైనాకు ఉంది.మండలిలో మన దేశానికి సభ్యత్వం రాకుండా పాకిస్తాన్‌ని ఉసిగొల్పుతోంది. పాక్‌కీ, మన దేశానికీ పోలికే లేదు.అటువంటి పాకిస్తాన్ కూడా మండలి సభ్యత్వం కోసం చేస్తున్న డిమాండ్‌ని సమర్ధి స్తోంది. అంతేకాక, పాక్ కేంద్రంగా పని చేస్తున్న ఉగ్ర వాదులపై వేటు పడకుండా భద్రతామండలిలో అండగా నిలబడుతోంది. ఈ విషయాలన్ని అమెరికాకి తెలుసు. అమెరికా తల్చుకుంటే, భారత్‌కి చైనా కల్పిస్తున్న అడ్డంకులను తొలగించడం పెద్ద కష్టమేమీ కాదు. అమెరికా కూడా ఈ విషయంలో ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తోంది. పాకిస్తాన్ అఫ్గాన్‌లో తాలిబన్లతో పోరుకు సాయం పేరిట అమెరికా నుంచి బాగా లబ్ధి పొందింది. ముషార్రఫ్ పాక్ అధ్యక్షునిగా ఉన్న సమయంలో అమెరికా అందించిన సాయాన్ని పాక్ కేంద్రంగా పని చేస్తున్న ఉగ్రవాద సంస్థలకు భారీగా పంపిణీ చేశారు. అంటే భారత్‌కి వ్యతిరేకంగా ఉగ్రవాదకార్యకలాపాలు సాగించే సంస్థలకు అందించారన్న మాట.ఈ విషయం ఆనాటి అమెరికా పాలకులకు తెలుసున్నా పాక్‌కి సాయం ఆపలేదు.ఇప్పటికీ కొనసాగిస్తోంది.

పాక్‌ని అమెరికా వ్యూహాత్మకంగా ఉపయోగించుకుంటోంది. మండలి లో పాక్ ఉగ్రవాదులపై వేటుకు సంబంధించిన తీర్మా నాన్ని చైనా వీటో చేసినా అమెరికా ఏమీ చేయకపోవడం కూడా అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరికి కారణం. మండలిలో భారత్‌కి శాశ్వత సభ్యత్వం లభిస్తే రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేయడం,ఇజ్రాయెల్, పాలస్తీనా ల మధ్య దాడులు వంటి అవాంఛనీయ పరిస్థితులను నివారించేందుకు కృషి చేసి ఉండేది. అమెరికాకి చెందిన ఆయుధాల ఉత్పత్తిదారుల మార్కెట్ పడిపోయి ఉండేది. శాంతి వచనాలు పలకాలే కానీ, శాంతిని నెల కొనేట్టు చిత్తశుద్ధిగా కృషి చేయ కూడదు. అందుకే, మండలి సభ్యత్వం విషయంలో పైకి భారత్‌కి మద్దతు ప్రకటిస్తూనే, ఆచరణలో అమెరికా అడ్డుకుంటోంది. మండలిలో శాశ్వత సభ్యత్వం ఉన్న దేశాలకే వీటో అధికారం ఉంటుంది.భారత్‌కి వీటో అధికారం రాకుం డా చైనా బహిరంగంగానే అడ్డు కుంటుండగా, అమెరికా, రష్యాలు పైకి మాత్రం మద్దతు ప్రకటిస్తూ ఆచరణలో మోకాలడ్డుతున్నాయి.

# నవరత్నాలకు జగన్ మెరుగులు : మేనిఫెస్టోపైనే లీడర్ల ఆశలు



విశాఖలో వైసీపీ అధినేత కసరత్తులు
మహిళలకు అత్యంత ప్రాధాన్యం
రైతు రుణమాఫీ.. రైతు భరోసాకు ఇంపార్టెన్స్
ఆసక్తిగా ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు
పులివెందులలో జగన్ తరపున తొలి సెట్ నామిషన్ దాఖలు
25న నేరుగా నామినేషన్ వేయనున్న జగన్
అదే రోజు బహిరంగ సభకు సన్నద్ధం

విజయవాడ (ప్రతినిధి)

మేమంతా సిద్ధం బస్సు యాత్రతో వైసీపీ అధినేత.. ఏపీ సీఎం జగన్ ఓ క్లారిటీకి వచ్చారు. మనం ప్రజలకు ఏమి ఇచ్చాం. ప్రజలు ఏం కోరుకుంటున్నారు.. అనే అంశాలపై మేథోమధనం చేస్తున్నారు. మరి కొన్ని రోజుల్లో పార్టీ మేనిఫెస్టో విడుదలకు రంగం సిద్ధం చేస్తున్నారు. పులివెందుల నుంచి బయలుదేరిన బస్సు యాత్రలో.. ఎక్కడ చూసినా జనం.. జనం. తన నవరత్నాలపైనే మమకారం కనిపించింది. అన్నికంటే అవ్వా తాతల అనురాగం. అక్కాచెల్లెమ్మల ఆప్యాయతను సీఎం వీక్షించారు. మరింత మెరుగైన మేనిఫెస్టో కూడా అవసరమేనని గుర్తించారు. ఈ నేపథ్యంలో సోమవారం మేనిఫెస్టోలో చేర్చే అంశాలపై పార్టీ నేతలతో భేటీ అయ్యారు.

**నవరత్నాల్లో మార్పులు..**

ప్రస్తుత సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే కొన్ని మార్పులు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అమ్మఒడి పరిధి పెంపు, పెన్షన్లు రూ. 3 వేల నుంచి రూ. 4 వేలకు పెంచే చాన్స్ కనిపిస్తోంది. రైతు రుణమాఫీ కోసం జగన్ పైన పార్టీ నేతల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. 2019 ఎన్నికల సమయంలో ప్రకటించిన మేనిఫెస్టోలో 99 శాతం హామీలను అమలు చేసామని జగన్ ప్రతీ సభలో చెబుతున్నారు. చెసేదే చెబుతామని..చెబితే చేస్తామని జగన్ స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలో చెప్పిన డ్వాక్రా సంఘాల రుణ మాఫీ అమలు చేశారు. దీంతో.. ఈ సారి రైతులు, మహిళల కోసం ఏం ప్రకటిస్తారనేది కీలకంగా మారుతోంది. బస్సు యాత్రలో భాగంగా వివిధ వర్గాలతో జగన్ సమావేశం అయ్యారు. వారి అభిప్రాయాలను సేకరించారు. సమావేశాల్లో ఒక బాక్స్ ఏర్పాటు చేసి సూచనలు, సలహాలు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని భావిస్తున్నారు.

%రుణమాఫీ పైనే అందరి దృష్టి

రైతుల రుణమాఫీని జగన్ తన మేనిఫెస్టోలో ప్రకటిస్తారా? లేక, రైతు భరోసాను మరింత పెంచుతారా అనేది స్పష్టత రావాల్సి ఉంది. ఇప్పటికే పార్టీ కేడర్ కూడా రైతులకు రుణమాఫీపైనే ఆసక్తి చూపుతోంది. రైతు రుణమాఫీకి జగన్ అనుకూల నిర్ణయం తీసుకుంటారని, ఎన్నికల్లో గేమ్ ఛేంజర్గా మారే అవకాశం ఉంటుందని కేడర్ భావిస్తోంది. మహిళల కోసం కొత్త నిర్ణయాలు ఉంటాయని నేతలు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పేరుతో సంక్షేమ పథకాలను టీడీపీ ప్రకటించింది. మరిన్ని హామీలతో మేనిఫెస్టో ప్రకటనకు మూడు పార్టీల నేతలు కసరత్తు చేస్తున్నారు. జగన్ మేనిఫెస్టో ప్రకటిస్తే మరింత మెరుగైన హామీలతో ముందుకు వెళ్లాలనేది కూటమి వ్యూహంగా కనిపిస్తోంది. ఈ స్థితిలో జగన్ నిర్ణయంపైనే అటు వైసీపీ కేడర్.. ఇటు ప్రతిపక్ష కూటమి ఎదురు చూడటం విశేషం.

జగన్ తొలి నామినేషన్ దాఖలు

పులివెందులలో వైఎస్ జగన్ తరుపున ముస్సిపల్ వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్ రెడ్డి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ముస్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైసీపీ నాయకులు జనార్ధన్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రసుతం తాము జగన్ తరపున తొలి సెట్ నామినేషన్ సమర్పించామని, ఈ నెల 25న జగన్ నామినేషన్ వేస్తారని చెప్పారు. కాగా, పులివెందులలో అదే రోజు బహిరంగ సభ ఉంటుందని, అదేరోజు జగన్ మేనిఫెస్టో వెల్లడించనున్నట్టు తెలుస్తోంది.

# తాగు నీటి సమస్యలపై సీఎస్ సమీక్ష..

హైదరాబాద్, బ్యూరో : రానున్న రోజుల్లో వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రమంతా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా హైదరాబాద్ మహానగరంలో సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందుజాగ్రత్త చర్యలకు
%ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో జల వనరుల్లో నీటి నిల్వలు తగ్గిపోయే ప్రమాదం ఉందని, అందుబాటులో ఉన్న నిల్వలు, అవసరాలకు మధ్య తేడాలను గుర్తించి జిల్లాల వారీగా ఎన్నటికప్పుడు తనకు నివేదించాలని సూచించారు. వచ్చే నెల రోజుల పాటు రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితిని నిషితంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. నీటి సరఫరాలో అంతరాయాలు రాకుండా జాగ్రత్త వహించాలన్నారు.
ఈ అంశంపై సోమవారం బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్, నీటిపారుదల, పంచాయితీ రాజ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితిని ముందుగా అంచనా వేస్తేనే సమస్యలు తలెత్తకుండా చూడగలమని అన్నారు. సరఫరాలో అంతరాయం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజధాని నగరంలో నీటి పరిస్థితిని ప్రస్తావిస్తూ సంబంధిత సీజీఎంలు ముందస్తు అనుమతితో మాత్రమే నిర్వహణ పనులు చేపట్టాలని, ఆయా ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్నాయ తాగునీటి సరఫరా చేయాలని ఆదేశించారు. సీజీఎంలు ప్రతిరోజూ తమ పరిధిలోని మేనేజర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి నీటి సరఫరాను పర్యవేక్షించాలన్నారు.
అదే విధంగా మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ అధికారులు కూడా నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. నాగార్జునసాగర్ నుంచి నీటి పంపింగ్ ఇప్పటికే



ప్రారంభమైందని, మే నెలాఖరు వరకు రాష్ట్రంలో తాగునీటి సరఫరాకు ఎలాంటి లోటు ఉండదని అధికారులు తెలిపారు. ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని సీఎస్ అధికారులను హెచ్చరించారు.
%సీడీఎంఏ డైరెక్టర్ దివ్య మాట్లాడుతూ, మంచినీటి సరఫరా పరిస్థితిని ప్రతిరోజూ పర్యవేక్షిస్తున్నామని, లీకేజీలు ఏవైనా ఉంటే వెంటనే సరిచేస్తున్నామని, ప్రతి మున్సిపాలిటీలో హెల్ప్ లైన్‌ను ఏర్పాటు చేశామని, నీటి సరఫరాలో చిన్న అంతరాయం ఏర్పడినా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని చెప్పారు.
ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, పంచాయత్ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఇరిగేషన్ శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఎండీ హెచ్ఎండబ్ల్యూఎస్‌బీ సుదర్శన్ రెడ్డి ఇతర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 'పద్మ' అవార్డుల ప్రదానం..

# పురస్కారాలు స్వీకరించిన వెంకయ్యనాయుడు, చిరంజీవి






హైదరాబాద్: ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో ఈ సాయంత్రం పద్మ అవార్డు ప్రదానోత్సవం నిర్వహించారు. పద్మ పురస్కారాలకు ఎంపికైన వారికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డులను ప్రదానం చేశారు. తెలుగుజాతి గర్వించేలా భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి కూడా రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మ విభూషణ్ పురస్కారాలు అందుకున్నారు. వెంకయ్యనాయుడు ప్రజా సంబంధ వ్యవహారాల్లో అసాధారణమైన, విశిష్టమైన సేవలు అందించినందుకు ఆయనకు కేంద్రం పద్మ విభూషణ్ ప్రకటించింది. దశాబ్దాలుగా చలనచిత్ర రంగానికి చిరంజీవి చేస్తున్న కళా సేవకు గుర్తింపుగా కేంద్రం ఆయనను పద్మ విభూషణ్ పురస్కారానికి ఎంపిక చేసింది. పద్మ విభూషణ్ దేశంలోనే రెండో అత్యున్నత పౌర పురస్కారం అని తెలిసిందే. ఇవాళ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మ పురస్కారాలు అందుకున్న వారిలో బాలీవుడ్ నటుడు మిథున్ చక్రవర్తి (పద్మ భూషణ్), ప్రముఖ గాయని ఉషా ఉతుప్ (పద్మ భూషణ్), ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్ రామ్ నాయక్ (పద్మ భూషణ్), ప్రముఖ పారిశ్రామికవేత్త సీతారామ్ జిందాల్ (పద్మ భూషణ్) తదితరులు ఉన్నారు. రాష్ట్రపతి భవన్ లో జరిగిన ఈ పురస్కారాల ప్రదాన కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి జగదీప్ ధంకర్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జై శంకర్ తదితరులు హాజరయ్యారు. ఈసారి కేంద్ర ఐదుగురికి పద్మ విభూషణ్, 17 మందికి పద్మ భూషణ్, 110 మందికి పద్మ శ్రీ పురస్కారాలు ప్రకటించింది.
వెంకయ్యనాయుడు, చిరంజీవిలతో పాటు సులభ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు బిందేశ్వర్ పాఠక్ (మరణానంతరం), ప్రముఖ నటి వైజయంతీమాల, సుప్రసిద్ధ నాట్య కళాకారిణి పద్మ సుబ్రహ్మణ్యం పద్మవిభూషణ్ కు ఎంపికయ్యారు.